RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 168 పేజీలు - 08 శుక్రవారం 15 మే 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# నీట్-యూజీ2026 రద్దు...
# మోడీ సర్కార్ ఫెయిల్

- మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్
- ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు
- కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 14:** నీట్-యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల మిగతా2లో...

# కేరళ సీఎంగా వీడీ సతీశన్..

- ఎట్టకేలకు ప్రకటించిన కాంగ్రెస్ • 10 రోజుల ఉత్కంఠకు తెర
- 18న ప్రమాణ స్వీకారం • వేణుగోపాల్ వర్గం అసంతృప్తి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 14:** కేరళ తదుపరి ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును కాంగ్రెస్ పార్టీ గురువారం ప్రకటించింది. దీంతో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠ, ఊహాగానాలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సతీశన్ ఎంపికను ఏఐసీసీ కేరళ ఇన్‌చార్జ్ దీపా దాస్‌మున్షీ, రాష్ట్రం కోసం పార్టీ నియమించిన కేంద్ర పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. సతీశన్ ఈ నెల 18న మిగతా2లో...

## అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీమాల్లో వర్షాలు

- 16 నాటికి అండమాన్‌లోకి నైరుతి ప్రవేశం



**తొలి అక్షరం/విశాఖపట్నం,మే 14:** నైరుతి బంగాళాఖాతం- పశ్చిమ మధ్య బంగాళాఖాతం సమీపంలో అల్పపీడనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. మిగతా2లో...

16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో

# సర్ ప్రక్రియ

- జాబితాలో ఉభయ తెలుగు రాష్ట్రాలు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన




2లో

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు బుట్టదాఖలు

- రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం • జొన్న, మక్కలను రాష్ట్ర ప్రభుత్వమే కొంటోంది
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 14:** స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను కేందప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం రైతులను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. దళారుల దయాదాక్షిణ్యాలపై రైతులు ఆధారపడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం మొక్కజొన్న, జొన్నలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. కొనుగోళ్లతో రాష్ట్రంపై రూ.4 వేల కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం మంత్రి తుమ్మలకు పామాయిల్ రైతులు ఆత్మీయ సత్కరం చేశారు. మంత్రిగా నలభై సంవత్సరాలు పూర్తి అయిన మిగతా2లో...



## చివరిగింజ వరకు
# కొంటాం

- మంత్రి ఉత్తమ్ హామీ • పొంగులేటితో కలసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 14:** రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారిస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, మిగతా2లో...

## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా
# హైకమిషన్ భేటీ

- కీలక అంశాలపై ఇరు నేతల చర్చలు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 14:** మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు.పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం మిగతా2లో...



## బండి భగీరథ్ బెయిల్
# పిటిషన్ విచారణ

- వారం రోజులకు వాయిదా వేసిన కోర్టు
- బెయిల్‌పై నేడు తీర్పు ఇవ్వనున్న హైకోర్టు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 14:** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై హైదరాబాద్?లోని పేట్ బషీర్‌బాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం భగీరథ్ హైకోర్టును ఆశ్రయించాడు. గురువారం (మే 14) హైకోర్టులో ఈ పిటిషన్?పై విచారణ జరగగా.. భగీరథ్ తరుఫున ప్రముఖ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. వాదనాలు విన్న న్యాయస్థానం వారం రోజులకు వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ పిటిషన్?పై శుక్రవారం (మే 15) విచారణ మిగతా2లో...

## ఇంటర్ విద్యా విధానంలో
# మార్పులు

- ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్ పరీక్షలు
- మార్పులకు సిద్ధం అవుతున్న బోర్డు




**తొలి అక్షరం/హైదరాబాద్,మే 14:** ఇంటర్ విద్యా విధా నంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి కీలక మార్పు లు చేపట్టేందుకు సిద్ధమైంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసింది. కొత్త విధానంలో సైన్స్, మ్యాథ్స్, భాషా విభాగాల్లో పరీక్షల సరళి, మార్కుల విధానం, ప్రాక్టికల్స్ నిర్వహణలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటి వరకు ఇంటర్ సెకండియర్‌లో మాత్రమే ప్రాక్టికల్స్ నిర్వహించగా, కొత్త విధానంలో ఇంటర్ ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్ ప్రవేశపెట్టనున్నారు. మిగతా2లో...

## తాగునీటి పంపకాలపై కెఆర్ఎంబి ఉత్తర్వులు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 14:** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో తాగునీటి పంపకాలపై కృష్ణానది యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) ఉత్త ర్వులు జారీ చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తాగు నీటి అవసరాలపై సమాలోచనలు చేసిన కెఆర్ఎంబి త్రిసభ్య కమిటీ ప్రస్తుత జలాశయాల్లో ఉన్న నిల్వలను, రెండు రాష్ట్రాల అవసరాలు, ఇప్పటికే జరిగిన వినియోగం మిగతా2లో...

# నీట్-యూజీ2026 రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్

(మొదటి పేజీ తరువాయి)

తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడం బాధాకర మన్నారు. 2019 నుండి 15 రాష్టాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డెకేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రు లకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

# ఇంటర్ విద్యా విధానంలో మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేకంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాల్లో ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. కొత్త విధానం ప్రకారం.. ఇంటర్ ఫస్టియర్‌లో, సెకండియర్‌లో 15 మార్కుల చొప్పున ప్రాక్టికల్స్ నిర్వహించనుంది. దీంతో విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. మ్యాథమేటిక్స్ బోధనలోనూ కీలక మార్పులు తీసుకురానుంది. సంప్రదాయ పద్ధతికి బదులుగా యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను అమలు చేయనుంది. దీంతో విద్యార్థులు సూత్రాలను అర్థం చేసుకోవడం, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించుకోవడం, కాన్సెప్ట్ ఆధారిత విద్యనభ్యసించడం వంటి ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం మ్యాథ్స్‌లో 75 మార్కులకు ÷నైల్ పరీక్ష నిర్వహిస్తుండగా, కొత్త విధానంలో దాన్ని 60 మార్కులకు తగ్గించనుంది. అదేవిధంగా యాక్టివిటీలు, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు ప్రాధాన్యం పెంచే అవకాశం ఉంది.ఇప్పటివరకు ఇంటర్ పరీక్షలు 100 మార్కులకు నిర్వహించగా, ఇకపై వాటిని 80 మార్కులకు నిర్వహించనున్నట్లు సమాచారం. మిగిలిన మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రాక్టికల్స్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ద్వారా కేటాయించే అవకాశం ఉంది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ వంటి భాషా విభాగాల్లో 20 మార్కులను ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు కేటాయించనుంది. ఇందులో ప్రాజెక్టులు సెమినార్లు, అసైన్‌మెంట్లు, క్లాస్‌రూమ్ పనితీరు ఆధారంగా మార్కులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త విధానంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంతమేర తగ్గే అవకాశం ఉందని విద్యా నిపుణులు భావిస్తున్నారు. ఒక్క ÷నైల్ పరీక్ష ఆధారంగా కాకుండా, ఏడాది పొడవునా విద్యార్థుల పనితీరును అంచనా వేసే విధానం అమల్లోకి రానుంది. ఈ సంస్కరణలు జాతీయ విద్యా విధానం(ఔఇఖ)కు అనుగుణంగా తీసుకువస్తున్నట్లు సమాచారం. విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన, ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా విద్యా నిపుణులు పేర్కొంటున్నారు. ఇంటర్ విద్యా విధానంలో వస్తున్న ఈ మార్పులు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు బుట్టదాఖలు

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా తుమ్మలను సత్కరించారు. అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో మంత్రి తుమ్మల ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పది ఉమ్మడి జిల్లాల పామాయిల్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పెరిగిన సాగు వ్యయాలకు ఎంఎస్‌పి సరిపోవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. వరి ఎంఎస్‌పిని కేవలం 72శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెంచిందని దుయ్యబట్టారు. మొక్కజొన్న పైనా మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. 10శాతం పెంపుతో రైతులకు న్యాయం జరగదని తెలిపారు. మద్దతు ధరలు కనీసం 30 నుంచి 40 శాతం వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎంఎస్‌పి ప్రకటించడం కాదని.. కొనుగోలు చేయడమే ముఖ్యమని తెలిపారు. ప్రతి పంటలో 75శాతం దిగుబడిని కేంద్రం కొనాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, జొన్నలను ఖాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.పత్తి, వేరుశనగ, సోయాబీన్ ఓ-ఙాఖలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం పెంచే సంకల్పం కేంద్రానికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పామాయిల్ సాగుకు దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు చేతుల మీదుగా శ్రీకారం చుట్టామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నలబై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పామాయిల్ సాగు విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చానని ప్రస్తావించారు. అకాల వర్షాలతో ధాన్యం, మొక్కజొన్న రైతులు కష్టాలు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఆ సమస్యలు చూసిన వారు పామాయిల్ సాగు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల వల్లే తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతోందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్రం సహకరించకున్నా మద్దతు ధరకు పంటలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతాంగం కోసం ఏడాదిలోనే లక్ష కోట్ల రూపాయలకుపైగా ఖర్చు పెట్టామని తెలిపారు. ఆదివాసీ బిడ్డలకు ఉద్యోగాలు దక్కేలా చంద్రబాబు జీఓ నంబర్ -3 తీసుకువచ్చారని ప్రస్తావించారు. నలబై ఏళ్ల క్రితం రైతాంగం కష్టాలు ఈ తరం వారికి లేవని చెప్పుకొచ్చారు. మారిన కాలానుగుణంగా అన్నదాతలు ప్రకృతి వైపరీత్యాలు, కోతుల బెడద, చీడ పీడలు లేకుండా పామాయిల్ సాగు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పోటీ పడ్డా ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల అశ్వారావుపేటకే ఇచ్చారని ప్రస్తావించారు. హార్టికల్చర్ హబ్‌గా అశ్వారావుపేట ఉందని వ్యాఖ్యానించారు. వ్యవసాయ కళాశాలకు తోడు ఉద్యాన కళాశాల అశ్వారావుపేట కు మణిహారమని ఉద్ఘాటించారు. చంద్రబాబు హెలికాప్టర్ నుంచి చూసి అశ్వారావుపేట పచ్చదనంపై ఆశ్చర్యపోయారని తెలిపారు. లక్షలాది రైతుల తలరాత మారేలా పామాయిల్ సాగు విస్తరణ చేసే అవకాశం భగవంతుడు తనకు ఇచ్చారని తెలిపారు. ఎన్ని పదవులు చేశామని కాదని.. ముందు తరాలకు మేలు చేసేలా తన రాజకీయ ప్రస్థానం ఉంటుందని ఉద్ఘాటించారు. మంత్రిగా నలభై ఏళ్ల ప్రస్థానంలో భద్రాద్రి శ్రీ రాముడు దయవల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని చెప్పుకొచ్చారు.

# అల్పపీడనంతో కోస్తాంధ్ర, రాయలసమీల్లో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే ప్రాంతంలో సముద్ర మట్టానికి 5.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల 48 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ, యానాంలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు, గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని తెలిపారు. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని, ఈనెల 16 నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులను తాకే అవకాశముందన్నారు. నైరుతి రుతుపవనాలు 16నాటికి దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం, అండ మాన్ నికోబార్ దీవుల ప్రాంతంలో ప్రవేశించే అవకా శం ఉన్నదని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగా ళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారిందని పేర్కొన్నది. గురువా రం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నదని వెల్లడించింది. 22 వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపుతాడని హెచ్చరించింది. గడిచిన 24 గంటల్లో నిజామాబాద్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్పూర్‌లో 44.4, కామారెడ్డి జిల్లా బిచ్కుందలో 44.2, సిద్దిపేట జిల్లా కోహెడలో 43.9, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 43.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమో దైనట్టు వివరించింది. వచ్చే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వడగాల్పులు ఎక్కువగా ఉంటా యని 11 గంటల తర్వాత బయటకు వెళ్లే సమయాల్లో తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించింది. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఈ వారంపాటు జాగ్రత్తగా ఉండాలని కోరింది.



# డైవర్షన్ రాజకీయం షురూ.. ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు..!

తొలి అక్షరం/హైదరాబాద్,మే 14 :కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ అరెస్ట్‌కు డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీపై కక్ష సాధింపు చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసింది. బండి భగీరథ్‌పై 'పోక్సో' కేసు నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు రేవంత్ సర్కార్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు పంపింది.పస లేని ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ కోర్టు సమన్లు జారీ చేసింది. కేటీఆర్‌తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డికి కోర్టు సమన్లు ఇచ్చింది. జూలై 31న విచారణకు హాజరవ్వాలని స్పష్టం చేసింది.

# ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి

## - అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

తొలి అక్షరం/అమరావతి,మే 14:2026-27 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వివిధ శాఖలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వివిధ శాఖలపై గురువారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్టేట్ ఓన్ రెవెన్యూస్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.1,04,345 కోట్లుగా ఉంటే... 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,10,643 కోట్లుగా నమోదైందని వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ నుంచి రూ.33,679 కోట్లు, గనుల శాఖ నుంచి రూ. 10,300 కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రూ.11,047 కోట్ల మేర ఆదాయం వచ్చిందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ ఓన్ రెవెన్యూలో 6 శాతం వృద్ధి నమోదైందని సీఎం వివరించారు.

2026-27 ఆర్థిక సంవత్స రానికి రూ.1,27,506 కోట్ల మేర ఆదాయాన్ని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని వెల్లడించారు.

గనులు, ఎక్సైజ్, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, రవాణా తదితర శాఖలు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయి సద్వినియోగం అయ్యేలా ప్రభుత్వ శాఖలు చూడాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, రవాణా, ఎక్సైజ్, గనులు, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, అటవీ, పురపాలక శాఖల అధికారులు హాజరయ్యారు.

# కేరళ సీఎంగా వీడీ సతీశన్..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం వీడీ సతీశన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితల పోటీపడ్డారు. ఈ సందర్భంగా సతీశన్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించడంలో ఏఐసీసీ యత్నాలను సమన్వయం చేసి పార్టీ కార్యకలాపాలన్నింటికీ మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు ధన్యవాదాలు తెలిపారు.ప్రచార కమిటీ చైర్మన్‌గా పనిచేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రమేశ్ చెన్నితలకు కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ విజయంలో పోషించిన పాత్రను ప్రస్తుతిస్తూ ఆయన నా నాయకుడు కూడా అని అన్నారు. ముఖ్యమంత్రి పదవిని సాధించడంలో సహాయపడిన లక్షలాదిమంది పార్టీ కార్యకర్తలకు, యూడీఎఫ్ సంకీర్ణ భాగస్వాములకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ నాయకుడిని సీఎంగా ప్రకటించకపోవడంపై కేసీ వేణుగోపాల్ వర్గీయులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దాదాపు 40 నిమిషాలపాటు సమావేశమైన మరుసటి రోజు కేరళ ముఖ్యమంత్రి ప్రకటన వెలువడింది. పార్టీ అధిష్టాన వర్గం చర్చలు పూర్తి చేసినట్లు బుధవారం కాంగ్రెస్ ప్రకటించింది. మే 4న కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 140 స్థానాలకు గాను 102 స్థానాలను కైవసం చేసుకున్నప్పటి నుంచి కేరళ తదుపరి ముఖ్యమంత్రిపై నిర్ణయం పెండింగ్‌లో ఉంది. పార్టీ పరిశీలకులు మాకెన్, వాస్నిక్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలసి వారి అభిప్రాయాలను సేకరించిన తర్వాత కూడా రోజుల తరబడి అనిశ్చితి కొనసాగడంతో పార్టీ కేంద్ర నాయకత్వం విస్తృత సంప్రదింపులు జరిపింది.పార్టీ నాయకత్వం ఆ పదవికి పోటీపడుతున్న ముగ్గురు ప్రధాన అభ్యర్థులతోపాటు కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌తో కూడా చర్చలు జరిపింది. సతీశన్, వేణుగోపాల్, చెన్నితలకు మద్దతు ఇచ్చే వర్గాల మధ్య అంతర్గత పోటీ కారణంగా కేరళలో కాంగ్రెస్ విజయం మరుగున పడింది. ముఖ్యమంత్రి పేరును ప్రకటించడంలో జరుగుతున్న జాప్యం పార్టీ కార్యకర్తలతోపాటు సంకీర్ణ భాగస్వామ్య పక్షాలలో కూడా ఆందోళన రేకెత్తించింది.

# 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ ప్రక్రియ

తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 14: దేశంలోని 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల 'ప్రత్యేక విస్తృత సవరణ' (సర్) మూడవ దశను ప్రారంభించనున్నట్లు భారత ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లడఖ్ మినహా దేశం మొత్తం 'సర్' పరిధిలోకి వస్తుందని ఈసీ వెల్లడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు, దేశ రాజధాని ఢిల్లీ, చండీగఢ్, దాద్రా-నగర్ హవేలి- దమన్-దియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడో దశ 'సర్' పక్రియ నిర్వహించనున్నారు. కాగా, 'సర్' మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), జనాభా గణనకు రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల మంది బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏల) సహాయంతో ఇంటింటికి వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలు తనిఖీ చేస్తారని ఈసీ తెలిపింది. మే 30 నుంచి అక్టోబర్ 14 వరకు 'సర్' మూడో దశ పక్రియ జరుగుతుందని పేర్కొంది. జూలై 5 నుంచి అక్టోబర్ 21 వరకు ముసాయిదా ఓటర్ల జాబితాల ప్రచురణ కొనసాగుతుందని ఈసీ వెల్లడించింది.

# తాగునీటి పంపకాలపై కెఆర్ఎంబి ఉత్తర్వులు

(మొదటి పేజీ తరువాయి)

వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని నీటి కేటాయింపులను ఖరారు చేసింది. మిగిలిన వేసవి కాలానికి సంబంధించి నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నుంచి తాగునీటి విడుదలపై ప్రధానంగా చర్చించింది. తాజాగా నీటి కేటాయింపులపై కృష్ణా యాజమాన్య బోర్డు తెలుగు రాష్ట్రాలకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఆగస్టు 15వ తేదీ వరకు కేటాయింపులు జరపాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది.మొత్తం కేటాయింపులు 31 టిఎంసీలు కాగా, తెలంగాణకు నాగార్జునసాగర్ నుంచి 16 టిఎంసీలు, శ్రీశైలం నుంచి 4.5 టిఎంసీలు కలిపి మొత్తం 21 టిఎంసీలు, ఎపికి సాగర్ నుంచి 10 టిఎంసీల నీటిని విడుదల చేయాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, ప్రస్తుతం వేసవి తీవ్రతను పరిగణలోకి తీసుకున్న బోర్డు ఈ నీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వాడాలని, సాగునీటికి మళ్లించకూడదని కెఆర్ఎంబి సూచించింది. శ్రీశైలం రిజర్వాయర్‌లో 810 అడుగుల వరకు అందుబాటులో ఉన్న నీటిని తెలంగాణ వాడుకోవచ్చని కెఆర్ఎంబి పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల తాగునీటి అవసరాల కోసం ఈ నీటిని కేటాయించాలని కెఆర్ఎంబిని గతంలో కోరింది.

# బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

చేపడతామని పేర్కొంది. బాధితురాలు పుట్టిన రోజు డేట్స్?పై, గతంలో రాష్ డ్రైవింగ్ కేసులో అమ్మాయి మేజర్ అని పోలీసులు ఫైల్ చేసిన ఛార్జ్ షీట్ పట్ల పోలీసులు విచారణ జరపాలని హైకోర్టు ఆదేశించింది.నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది. అయితే, ముందస్తు బెయిల్ వచ్చే వరకు అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని భగీరథ్ తరుపు లాయర్ కోరగా.. మధ్యంతర బెయిల్‌పై శుక్రవారం (మే 15) విచారణ చేపడతామని హైకోర్టు స్పష్టం చేసింది.

# కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# చివరిగింజ వరకు కొంటాం

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.



# పిడమర్తి రవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కేయూ విద్యార్థి నాయకుడు మాంకాల మల్లేష్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే14:** తెలంగాణ ఉద్యమ నేత, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలను కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మాంకాల మల్లేష్ ఘనంగా నిర్వహించారు.గురువారం తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద గల కుట్టు మిషన్ల సమ్మర్ క్యాంప్‌లో మహిళల మధ్య కేక్ కట్ చేసి, పండ్లను పంపిణీ చేశారు.మాంకాల మల్లేష్ కేయూ విద్యార్థి నాయకుడు పిడమర్తి రవి జన్మదినం పురస్కరించుకుని కేక్ కటింగ్, పండ్ల పంపిణీ.మాంకాల మల్లేష్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థి పోరాటాలను ముందుండి నడిపిన గొప్ప నాయకుడు పిడమర్తి రవి అని కొనియాడారు.ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా మాదిగ జేఏసీ, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ద్వారా ఆయన చేస్తున్న కృషిని మల్లేష్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకుడు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ,రాయిశెట్టి ఉప్పలయ్య, మంగళపల్లి స్వామి, చిలుక మల్లేష్, యాకయ్య, సామాజిక కార్యకర్త మంగళపల్లి బాలాజీ, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు నాగరాజు, నరేష్, గుడెల్లి దయాకర్, చంద్రయ్య మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ విధానాలు దేశానికి ప్రమాదకరం...

**నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్**



**తొలి అక్షరం/నర్సింహులపేట మే 14:** ప్రధాని మోదీ అవలంబిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరంగా మారుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్ అన్నారు. గురువారం నర్సింహులపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓట్ల తొలగింపు, ఎన్నికల కమిషన్ విధానం, ప్రలోభాలు తదితర అంశాలు బీజేపీ గెలుపు వెనక దాగి ఉన్నాయన్నారు. దేశంలో ధరలు పెరుగుతుండగా, ఇతర సమస్యలను పరిష్కరించకుండా ప్రతీ సమస్యకు కర్మ ఫలమే పరిష్కారమనే వాదనను బీజేపీకి తెరపైకి తీసుకొస్తోందని తెలిపారు. సమస్యలను పరిష్కరించకుండా హిందుత్వ నినాదంతో ప్రజల మధ్య విభజన రేఖ తీసుకురావడం ద్వారా లబ్ధి పొందాలనే లక్ష్యం దాగి ఉందని చెప్పారు.కేంద్రంలోని బీజేపీ సర్కార్ తన అసమర్థతతో దేశవ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందన్నారు.డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అభివృద్ధి చేయడం కాదు.. పేపర్లు లీక్ చేసి నిరుద్యోగుల గొంతు కోయడమేనా‘ అని ధ్వజమెత్తారు.నీట్‘ ప్రశ్న పత్రాల లీకేజీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పరీక్షకు 42 గంటల ముందు పేపర్లు బయటకు రావడం దారుణమన్నారు. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది మన రాష్ట్రంలో 70 వేల మంది విద్యార్థులు ఈ కుంభకోణం వల్ల రోడ్డున పడ్డారని అవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మాత్రం ఏమీ ఎరుగనట్లు నాటకమాడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# నీట్ పేపర్ లీకేజీపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట మే 14:**రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్నీ నిరసిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దహనం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు లిబట్టె సంతోష్ కుమార్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్‌కి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీతో 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడింది. మోడీ పాలనలో వరుస పేపర్ లీకులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. మోడీ ప్రభుత్వంలో గత పదేళ్లలో 89 పేపర్ లీకులు కాగా, 48 సార్లు మళ్లీ పరీక్షలు నిర్వహించడం సిగ్గుచేటు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ఈ మోడీ ప్రభుత్వం దేశ ప్రజానికానీకి సమాధానం చెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, కోట సుధాకర్, కేశవదాసు వెంకటేష్, బొడ్డు సురేందర్ రావు, ఏటెల్లి పరమేష్, చల్లా సత్యప్రకాష్, బండ లింగస్వామి, ఇనాయతుల్లా బైగ్, గుండాల సతీష్, పెరమల్ల నవీన్, తెల్ల శేఖర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బైరబోయిన శోభా, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కల్లూరి శివ, కందగట్ల రాహుల్, యువజన కాంగ్రెస్ నాయకులు పల్లపు రవి, జవ్వాజి శ్రీకాంత్, కన్నెబోయిన రవీందర్, సింగరాజు యశ్వంత్, అంజద్, అజార్, కందుల మణి, నల్లబాల శరత్, సుర్వి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న మోడీ ప్రభుత్వం

**● నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంలో దోషులను శిక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలి ● సిపిఎం ఆధ్వర్యంలో నిరసన**



**తొలి అక్షరం/రామన్నపేట మే 14:**నీట్ పరీక్ష నిర్వహణలో వరుసగా జరుగుతున్న వైఫల్యాలకు బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలని విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకే దేశం ఒకే పరీక్ష అనే నినాదంతో కేంద్రం తీసుకువచ్చిన ఈ విధానం రాజ్యాంగ సమైక్య స్ఫూర్తికి విఘాతం కల్పిస్తుంది. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగాన్ని రాష్ట్రాలకు వదిలేయకుండా కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుని లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. రాజస్థాన్లో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన బిజెపి యువ నాయకుడు సోదరుడిని కఠినంగా శిక్షించాలని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరల నరసింహ చారి, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, తొలుపునూరి శ్రీనివాస్, నీల అయిలయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గడ్డపాక శివకుమార్,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్ కుమార్, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, పల్లె సత్యం, బావాండ్లపల్లి సత్యం, గట్టు ఉపేందర్, గంజి అశోక్, అప్పం సంతోష్, తరిగొప్పుల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం



**తొలి అక్షరం/రామన్నపేట మే 14:**రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ కి రైతులు పండించిన పంటలకి మద్దతు ధర పెంచినందుకు పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ దుర్గయ్య ఈ కార్యక్రమాని ఉద్దేశించి వీరు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గత 12 సంవత్సరాలుగా రైతులని రాజు గా చేయడమే ప్రధాన లక్ష్యంగా భారతదేశంలో రైతులకి లాభసాటి వ్యవసాయం అందించడమే ప్రధాన కర్తవ్యం గా పనిచేస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వమని దేశంలో మనిషికి ఇన్సూరెన్స్ అనేది ఎంత అవసరమో రైతుకి పంటకి కూడా ఇన్సూరెన్స్ అంటే పసల్ బీమా యోజన అవసరమని చెప్పేసి దేశంలో రైతులకి మొట్టమొదటిసారిగా పసల్ బీమా యోజన తీసుకొచ్చి రైతులకు మేలు చేయడం జరిగింది కానీ మన తెలంగాణ రాష్ట్రంలో గత కెసిఆర్ ప్రభుత్వం కానీ ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం గానీ దాన్ని అమలు కాకుండా రైతులని మోసం చేస్తున్నటువంటి పరిస్థితి దేశంలో నరేంద్ర మోడీ రైతులకు సబ్సిడీ పథకాలు ట్రాక్టర్లు కానీయండి వ్యవసాయానికి సంబంధించిన ప్రతి ఒక్క పరికరాలని సబ్సిడీలో ఇవ్వడం జరుగుతుంది. సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసుకోడానికి నరేంద్ర మోడి ప్రభుత్వం 80% సబ్సిడీలో అందజేయడం జరుగుతుంది ఇలా భారతదేశంలో రైతులు 2037 కల్లా పూర్తిస్థాయిలో వ్యవసాయం లాభసాటిగా రైతులని లాభాల బాటలో నడిపియడమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అలాగే కిసాన్ క్రెడిట్ కార్డులు రైతులకి రైతుబంధు కార్యక్రమం ఇలా నిర్విరామంగా కొనసాగిస్తూ రైతులకు చేదోడువాదోడుగా ఉంటూ లాభసాటి వ్యవసాయానికి పునాది వేస్తున్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రైతులందరూ కూడా ధన్యవాదాలు తెలుపుతున్నారు ఇదే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతూ కనీసం వరి ధాన్యాన్ని కూడా కొనలేని స్థితిలో గవర్నమెంట్ ఉన్నది అంటే చాలా సిగ్గుచేటు కేంద్ర ప్రభుత్వం బియ్యాన్ని తీసుకుంటున్న దాన్ని పూర్తిస్థాయిలో ధాన్యం కొని బియంగా మలచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అవుతుంది రైస్ మిల్లర్లతోటి కుమ్మక్కై రైతులని ఇబ్బందులకు గురిచేస్తూ కల్లాలలో మార్కెట్లలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాలూ ఉన్నది అని ధాన్యం షార్ట్‌ఏజ్ వస్తుంది అని 41.600 కిలోలు ఎక్కువ జోకుతూ రైతులని నిలువునా ముంచడం అనేది ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటుగా పరిగణించాలి ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి రైతు వ్యతిరేక చర్యలని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాబోయే రోజులలో రైతాంగం ముక్కుమ్మడిగా ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుడు కూడా ఖాయమని చెప్పేసి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య బిజెపి సీనియర్ నాయకులు దోగుపర్తి సుభాష్ కట్ట యాదయ్య బీజేవైఎం జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి శివకుమార్ మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ మండల కార్యదర్శి బతక్క నరేష్ రేపాక లింగస్వామి బిజెపి నాయకులు గోపగోని అశోక్ గౌడ్రేఖ నరసింహ పండుగ అశోక్ సురివి శేఖర్ ఏనూతుల సురేష్ చేరుకు గణేష్ మెడబోయిన కృష్ణ అక్కెనపల్లి రాము గొరిగే సైదులు ఎర్ర బోయిన వెంకటేష్ మెడబోయిన ఆనంద్ పాల్గొన్నారు

# వెల్‌జర్లలో విద్యా వారోత్సవాలు

**● ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలు ● నాణ్యమైన విద్యా బోధన... ఎనర్జీ ఫుడ్... డిజిటల్ విద్యా విధానం ● ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి... పిల్లల బంగారు భవిష్యత్తుకు మేముంటాం**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 14:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఫరూక్‌నగర్ మండలం వెల్ జర్ల గ్రామంలో విద్యా వారోత్సవాలు ఉత్సాహంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్యపై విశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా గ్రామవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులను కోరింది.ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోవు అంటూ ఉపాధ్యాయులు వివరించారు.ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ పాఠశాల హెడ్‌మాస్టర్ ఇమ్మానుయేల్, జడ్పీహెచ్‌ఎస్ ఇన్‌చార్జి రవి మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు పోషకాహారం, ఎనర్జీ ఫుడ్, డిజిటల్ విద్యా విధానం అందిస్తున్నామని తెలిపారు. అనుభవజ్ఞులైన సీనియర్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేలా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు.మ్యాథ్స్ ఉపాధ్యాయులు సతీష్, బయో సైన్స్ ఉపాధ్యాయులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ...ఫరూక్‌నగర్ మండలంలో పదో తరగతి ఫలితాల్లో వెల్ జర్ల ప్రభుత్వ పాఠశాల రెండో స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు.గ్రామీణ విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ మాట్లాడుతూ....ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తోందని, పేద కుటుంబాల పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించే లా ప్రభుత్వ పాఠశాలలు మార్గదర్శకంగా నిలుస్తు న్నాయని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థి తమ్మలి నరసింహ చదువుకున్న పాఠశాలకు మంచి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాటుపడుతున్న విధానానికి అభినందించి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కావలి యాదయ్య, ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, ఎస్ఎంసీ చైర్మన్ కటికెల బలమణి, వార్డు సభ్యులు కావలి లక్ష్మయ్య, తుప్పరి రమేష్, తుప్పరి వనజ కుమార్, దొడ్డి లక్ష్మీ రవీందర్, పాత్లవత్ వెంకయ్య, వట్టెల ప్రవళిక మహేష్ యాదవ్, కేతవత్ లావణ్య దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే ఉపాధ్యాయ బృందం, హనిమి గణేష్, అంగన్‌వాడీ టీచర్లు కావలి సుజాత, తుప్పరి కుమార్, కాళమ్మ, బాలమ్మ, తమ్మలి నరసింహ, కావలి నరసింహ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిపిఆర్ ప్రక్రియ పై శిక్షణ



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 14:** విద్యా వారోత్సవాలు లో భాగంగా ఈరోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల షాద్ నగర్ లో సిపిఆర్ (కార్డియోపల్మోనరీ రెస్యూసిటేషన్) ప్రక్రియ పైన శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగినది ఈ శిక్షణ కార్యక్రమము స్థానిక ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ చందులాల్ రాథోడ్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ ప్రక్రియ గురించి డాక్టర్ వివరిస్తూ నేటి సమాజంలో ఒక వ్యక్తి స్పృహ కోల్పోయి స్పందించకుండా, శ్వాస తీసుకోనప్పుడు లేదా ఆయాసపడుతున్నప్పుడు, వెంటనే సిపిఆర్ చేయవలసి ఉంటుందని, రోడ్డుపైన అకస్మాత్తుగా ప్రమాదాలు సంభవించినప్పుడు సెల్ ఫోన్ కు పని చెప్పకుండా సిపిఆర్ ప్రాక్టీస్ చేయవలెనని దాని వలన ఎంతో మంది ప్రాణాలను మనం కాపాడవచ్చునని, దీనికి ఎటువంటి డబ్బు పరికరాలు అవసరం లేదని తెలియజేశారు. ఈ ప్రక్రియ పద్ధతిని డాక్టర్ గారు వివరిస్తూ అకస్మాత్తుగా ఏదైనా వ్యక్తికి ప్రమాదం సంభవించినప్పుడు ఆ వ్యక్తిని ముందుగా పడుకోబెట్టి , ఆ వ్యక్తి రెండు చను మొనల మధ్య రెండు చేతులు ఇంటర్లాక్ చేసి నిట్ట నిలువుగా చేతులు పెట్టి నిమిషమునకు 100 నుండి 200 సార్లు కనీసం 2 అంగుళాల లోతులో వేగంగా ఛాతీని నొక్కడం చేయవలెనని, ప్రతి 30 సార్లు ఒత్తిడికి రెండుసార్లు అతనికి తలను వంచి గడ్డానికి పైకి లేపి ముక్కును మూసి నోటి ద్వారా బలంగా శ్వాస అందించవలెనని తెలియజేశారు. ఈ విధంగా అతనికి వైద్య సహాయం అందే వరకు 45 నిమిషాలు చేయవలెనని తెలిపారు. ఇదే సమయంలో 108కు ఫోన్ చేసి అంబులెన్స్ సౌకర్యం కల్పించవలెనని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కమల మాట్లాడుతూ ఇది గుండెపోటు సమయంలో మెదడుకు మరియు కీలక అవయవాలకు ఆక్సిజన్ ఉన్న రక్తాన్ని సరఫరా చేయడానికి ఉపయోగించే ఒక ప్రాణరక్షక చర్య అని తక్షణ సీపీఆర్ చేయడం వల్ల ఆకస్మిక గుండెపోటు బాధితుల ప్రాణరక్షణ అవకాశాలను 60%వరకు మెరుగుపరచవచ్చును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పాలాది శ్రీనివాసులు అధ్యాపకులు డాక్టర్ శాంతి,డాక్టర్ జయ, దేవయ్య ,నదిరా అనురాధ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సన్మానించిన ఎంఈఓ గవ్వ .జ్యోతి



**తొలి అక్షరం/రామన్నపేట మే 14:** రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న గర్ల్స్ హై స్కూల్ నందు మొదటి ర్యాంక్ పొందిన బోడ. సాత్విక నురెండవ ర్యాంక్ పొందిన ఉమామహేశ్వరినీ మూడో ర్యాంక్ సాధించిన భూతం. రాధిక లను రామన్నపేట ఎంఈఓ గవ్వ. జ్యోతి ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## సర్కారు బడికి రండి.. చక్కగా చదువుకోండి..

### లింగారెడ్డిగూడెం గ్రామంలో బడిబాట..

### గ్రామంలో ర్యాలీ నిర్వహించిన ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 14:** సర్కారు బడికి రండి.. చక్కగా చదువుకోండి.. అర్హత గల టీచర్లు చెప్పే విజ్ఞానాన్ని అందుకోండి.. అన్న నినాదాలతో ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం శంకర్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సదుపాయాలు కల్పించి విద్యార్థులను చక్కగా చదివించేందుకు ఏర్పాట్లు చేస్తుందని, గ్రామీణ విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఉపసర్పంచ్ అశోక్, విద్యా కమిటీ చైర్మన్ గడ్డం మాధవి, గ్రామ కార్యదర్శి రవిశంకర్, వార్డు సభ్యులు వి. మల్లేష్, ఎర్రోళ్ల మమత, అరుణ్, రంగంపల్లి శశాంక్, ఎండి మెహరాజ్, అంగన్వాడి ఉపాధ్యాయులు మంజుల, అమృత, మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి, గంటల శంకరయ్య, రంగంపల్లి వీరేష్ గౌడ్, ఎండి ఫకీర్ భాష, పక్కనే చిన్న నరసింహులు, రవి, హకీమ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు షాద్‌నగర్ రిపోర్టర్ శ్రీనివాస్‌ను పరామర్శించారు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 14:** వికారాబాద్‌లోని పరిగి నియోజకవర్గం పూడూరు మండలం కుతుబుల్లాపూర్ (మల్కాపూర్) గ్రామంలో టీవీ6 రిపోర్టర్ శ్రీనివాస్‌కు తండ్రి బందెయ్య మృతి చెందాక టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు సానుభూతి తెలిపారు.గురువారం టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి. ఖాజా పాషా కెపి, జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నాల శ్రీశైలం, షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు జే.రాఘవేందర్ గౌడ్‌లు బాధిత కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. శ్రీనివాస్ తండ్రి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నాయకులు, భౌతికదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనారోగ్యంతో తండ్రి బందెయ్య మరణించినట్లు శ్రీనివాస్ తెలిపారు. తన చేతుల్లోనే తండ్రి ప్రాణోత్సర్గం చేసిన ఆయన కన్నీరు మున్నీరుగా విలపించారు.

## ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/ రామన్నపేట మే 14:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో లిఆవనగంటి అంజయ్య అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి దశదినకర్మ ఖర్చుల నిమిత్తం గ్రామ సర్పంచ్ లిఇడం రాధా శ్రీనివాస్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఈడం స్వరూప స్మారక సేవా సంస్థ అధ్యక్షులు ఈడెం శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం పిట్ట మహేందర్ రెడ్డి వార్డు సభ్యులు నకరికంటి నరేష్ మరియు పాశం సతీష్ రెడ్డి ఎడ్ల కృష్ణారెడ్డి ఆవన గంటి లింగస్వామి ఆవనగంటి మహేష్ ఆవనిగంటి బిక్షం పర్ణ లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## బడిబాట'కార్యక్రమంతో గ్రామాల్లో ఉపాధ్యాయుల సందడి

- కోడిచెర్ల తండ గ్రామపంచాయతీలో బడిబాట కార్యక్రమం
- పాల్గొన్న గ్రామ సర్పంచ్ శాంతి విష్ణ నాయక్



**తొలి అక్షరం/కొత్తూరు, మే 14:** ప్రజా పాలన 99 రోజు ప్రాణాళిక లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచే లక్ష్యంతో ఉపాధ్యాయులు, సుహాసిని శశిరేఖ, ఆధ్వర్యంలో "బడిబాట" కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలోని కొడిచెర్ల తండ గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గ్రామంలో పర్యటిస్తూ తల్లిదండ్రులను కలుసుకుని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను వివరించారు. అలాగే పాఠశాలల్లో అమలు చేస్తున్న ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, మెరుగైన బోధన విధానాల గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు.గ్రామంలో నిర్వహిస్తున్న ఈ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతి విష్ణ నాయక్, ఉపాధ్యాయులు, సుహాసిని, శశిరేఖ, అంగనవాడి టీచర్లు, గ్రామ నాయకులు విష్ణ నాయక్, కుమార్ నాయక్, రెడ్యా నాయక్, మోహన్ నాయక్ ,తదితరులు ఉన్నారు.

## చట్టం అధికారుల చుట్టూ తిరుగుతోందా? బీఎస్పీ తీవ్ర విమర్శ

### - షాద్ నగర్ బీఎస్పీ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నీరటి రాజు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 14:** తెలంగాణలో చట్టం అధికారుల చుట్టూ తిరుగుతూ, సామాన్య ప్రజలను అణచివేస్తోందని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆరోపించింది. షాద్‌నగర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నీరటి రాజు బహిరంగ ప్రకటనలో, "ఒకే రాష్ట్రం... భిన్న న్యాయాలు" నడుస్తున్నాయని ఆరోపణ చేశారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోకసో కేసులో ఫైర్న మోదైనప్పటికీ, అరెస్టు లేదా విచారణ జరగకపోవడాన్ని ఉదాహరణగా చూపారు. "అధికార గర్వంతో చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. సామాన్యుడు, ముఖ్యంగా దళితుడు చిన్న అనుమానంతో జైలు పాలవుతాడు" అని నీరటి రాజు అన్నారు.ధనవంతులకు ఒక న్యాయం, పేదలకు మరొకటి; ఆధిపత్య కులాలకు రక్షణ, బహుజనులకు లాఠీలు అని విమర్శించారు. బీఎస్పీ తరపున పోకసో నిందితుడిని తక్షణం అరెస్ట్ చేయాలని, కేసులను నీరుగార్చకూడదని డిమాండ్ చేశారు.

## అక్షరంతో చైతన్యం... ఆప్యాయతతో ఆదర్శం

### జర్నలిస్టు శంకర్ విమల దాంపత్య జీవితం స్ఫూర్తిదాయకం

### ఆత్మీయులు జర్నలిస్టు దిర్శినం శంకర్ విమల వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 14:** సమాజంలో మార్పు రావాలంటే ఆలోచనలు మారాలి.ఆ ఆలోచనలకు అక్షరాలు రూపమైతే చైతన్యం పుడుతుంది. అలాంటి చైతన్యానికి కలం ద్వారా వేదికగా నిలుస్తున్న జర్నలిస్టు దిర్శినం శంకర్ఁడ కుటుంబ జీవితంలో ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే విమలతో కలిసి ఆదర్శ దాంపత్య జీవితాన్ని కొనసాగిస్తున్నారు.నేడు 7 వివాహ వార్షికోత్సవం పూర్తిచేసుకుని ఎనిమిదవ వసంతంలోకి అడుగుపెడుతున్న దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ దంపతులు పరస్పర విశ్వాసం, అనురాగం, కుటుంబ విలువలతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.వృత్తి పరంగా ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించే శంకర్‌కు... కుటుంబ పరంగా విమల అండదండలు బలంగా నిలుస్తున్నాయి.ప్రత్యేకంగా "నేటి మాట" వంటి రచనల ద్వారా జీవిత సత్యాలను సూటిగా,పదునైన పదాలతో ప్రజలకు చేరవేస్తూ నిరాశలో ఉన్నవారికి ధైర్యాన్ని నింపుతున్నారు.అక్షరాన్ని ఆయుధంగా మార్చి సమాజ చైతన్యానికి వేదికగా నిలుస్తున్న శంకర్ఁడ ప్రజా సమస్యలపై రాజీ పడని ధోరణితో ముందుకు సాగుతున్నారు.జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదు. సమాజానికి దిశానిర్దేశం చేయడం కూడా అనే భావనతో ఆయన సాగిస్తున్న ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది.అదే సమయంలో కుటుంబ బంధాలను,ఆప్యాయతలను సమతుల్యంగా కాపాడుకుంటూ ముందుకు సాగడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. సమాజంలో మరింత చైతన్యం నింపాలని, విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలనీ ఆకాంక్షిస్తూఁడ సకల విజయాలు, సిరిసంపదలు, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూఁడ జర్నలిస్టు శంకర్ విమల దంపతులకు హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

## బండి భగీరథను అరెస్టు చేయాలి:సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎన్ రాజు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 14:** మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ కేంద్రమంత్రి బిజెపి నాయకుడు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ షాద్ నగర్ కమిటీ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా వారు ఫరక్ నగర్ తాసిల్దార్ విన్నవిస్తూ సిపిఎం జిల్లా నాయకులు ఎన్ రాజు పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ మాట్లాడారు గతంలో అనేక ఘటనలు జరిగిన సందర్భంగా పేదవాళ్లు బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి ప్రజలను ఎన్కౌంటర్లు చేసిన దాఖలాలు ఉన్నాయి అరెస్టు చేసి జైలలోపెట్టిన పరిస్థితుల్లో ఉన్నాయి ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం మంత్రి అయినటువంటి కుమారుడు కాబట్టే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు పైకి మాత్రం కాంగ్రెస్ బిజెపి ఒకరినొకరు వ్యతిరేకిస్తున్నట్టుగా గొడవలు పడుతున్నట్టుగా సోషల్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా సాక్షిగా మాట్లాడుతారు కానీ ఆచరణకు వచ్చే వరకు మాత్రం దొందు దొందే అన్నట్టుగా వివరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి క్రిమినల్ కేసు నమోదు చేసి జైల్లో పెట్టాలని ఆయన డిమాండ్ చేయడం జరిగింది ఈ కేసులో ఉన్న ఆరోపణలు అత్యంత సున్నితమైనవి. ముఖ్యంగా మైనర్ బాలికలపై లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, మత్తు పదార్థాలు ఇచ్చి దుర్వినియోగం చేశారనే ఆరోపణలు సమాజాన్ని తీవ్రంగా కలవరపెడుతున్నాయి. ఇలాంటి కేసుల్లో చట్టం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా మరియు వేగవంతంగా పనిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది.భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్ ), పోక్సో చట్టం2012 మరియు మహిళలపై నేరాలకు సంబంధించిన చట్టాల ప్రకారం మైనర్ బాలికలపై లైంగిక నేరాలు అత్యంత తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయి. అందువల్ల వెంటనే ఫైర్ నమోదు చేయడం, బాధితుల గోప్యతను కాపాడడం, వైద్య పరీక్షలు నిర్వహించడం, నిందితులను విచారణకు హాజరు పరచడం, అవసరమైతే అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచడం, వేగవంతమైన దర్యాప్తు జరపడం వంటి చర్యలు చట్టబద్ధమైన విధులు. ఈ క్రమంలో అధికారులు ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా విధులు నిర్వర్తించాలి.ఒక సాధారణ వ్యక్తిపై ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పుడు పోలీసులు వేగంగా స్పందించే పరిస్థితులు మనం చూస్తున్నాం. అదే విధంగా ఈ కేసులో కూడా చట్టం అందరికీ సమానంగా అమలవుతుందనే నమ్మకం ప్రజల్లో కలిగేలా ప్రభుత్వం వ్యవహరించాలి. నిందితుడు అధికార పార్టీకి చెందిన ప్రముఖ నేత కుటుంబ సభ్యుడని కారణంగా విచారణలో ఆలస్యం, నిర్లక్ష్యం లేదా రాజకీయ ప్రభావం ఉండకూడదు.అదేవిధంగా ప్రజాప్రతినిధులు మరియు రాజకీయ పార్టీలు మహిళల భద్రత, మైనర్ల రక్షణ మరియు న్యాయం వంటి అంశాలపై స్పష్టమైన వైఖరిని ప్రకటించి, న్యాయ ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలి. నేరారోపణలు ఎదుర్కొంటున్న వారిని రాజకీయంగా కాపాడే ప్రయత్నాలు ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకాన్ని దెబ్బతీస్తాయి.కాబట్టి ఈ కేసులో పూర్తి స్థాయి, నిష్పక్షపాత, పారదర్శక మరియు వేగవంతమైన విచారణ జరిపి నిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని, జరిగేలా ప్రభుత్వం మరియు పోలీసు అధికారులు చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కావలి రాజు, బేరి శ్రీనివాస్, లక్ష్మి ,అంజమ్మ,సి.రాజు,తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ పర్యాటక మొబైల్ మ్యూజియాన్ని ప్రారంభించిన హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పర్యాటక మొబైల్ మ్యూజియాన్ని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ప్రారంభించారు.హనుమకొండ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ మ్యూజియం మూడు రోజుల పాటు ప్రజలకు అందుబాటులో ఉండనున్నట్లు అధికారులు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన ఛాయాచిత్రాలు,ప్రత్యేక ప్రదర్శనలు ఈ మ్యూజియంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.పర్యాటక ప్రాంతాల విశేషాలు,సందర్శనకు సంబంధించిన సమాచారం,పర్యాటకులకు అవసరమైన బ్రోచర్లు,సమాచార పుస్తకాలను కూడా మ్యూజియంలో అందుబాటులో ఉంచారు.రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం,పర్యాటక రంగాన్ని మరింతగా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ మొబైల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి ఎ. శ్రీనివాస్ కుమార్,ఎన్ఐసీ అధికారి శ్రీధర్,జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. అయూబ్ అలీ,టీజీవో అధ్యక్షుడు జగన్ మోహన్,రాజేష్,ప్రవీణ్ కుమార్,కలెక్టర్ కార్యాలయ సిబ్బంది,సందర్శకులు తదితరులు పాల్గొన్నారు.

## వైట్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిభిరం



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** క్రియేటివ్ మోడల్ హై స్కూల్ కొత్తూరు లో వైట్ క్రాస్ సొసైటి హనుమాన్ నగర్,హన్మకొండ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహించారు.వైట్ క్రాస్ సొసైటి ప్రెసిడెంట్ ఎల్.వి. శ్రీకాంత్,సెక్రెటరీ రణధీర్ రెడ్డి ఈ ఉచిత నేత్ర వైద్య శిభిరం 6వ,54వ డివిజన్ ప్రజలకు 14-05-2026 రోజున ఉదయం 9-00 గంటల నుంచి సాయంత్రం వరకు క్రియేటివ్ మోడల్ హై స్కూల్ కొత్తూర్ నందు నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ...శిబిరానికి విశేష స్పందన లభించిందన్నారు.సుమారుగా 1000 మంది ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కమల అద్దాలను కూడా ఉచితంగా పంపిణీ చేశారు దీంతోపాటు ప్రజలకు ఉచిత బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు కూడా పంపిణీ చేశారు. వరంగల్ రీజనల్ ఐ ఆసుపత్రికి సంబంధించిన వైద్య బృందం,హనుమకొండ శరత్ కంటి ఆసుపత్రి వారు పాల్గొని చికిత్స అందజేశారు.రీజనల్ ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ డావ బి.ఆర్. భరత్ కుమార్,రీజనల్ ఐ హాస్పిటల్ ప్రొఫెసర్ డావ వి. శ్రీకుమార్ ల ఆధ్వర్యంలో అన్ని రకాల కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేసి,అర్హులైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఐ హాస్పిటల్ వైద్యులు, శరత్ ఐ హాస్పిటల్ వైద్యులు,క్రియేటివ్ మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో 64 మందికి కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ




**తొలి అక్షరం/రామన్నపేట మే 14:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాల చెక్కులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోంది. ఒక్కో లబ్ధిదారునికి రూ. 1,00,116/- ఆర్థిక సాయం అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల గడప గడపకు చేరేలా కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు. "ఆడపిల్ల పుట్టిందని తల్లిదండ్రులు బాధపడే పరిస్థితి ఉండకూడదు. పేదింటి ఆడబిడ్డ పెళ్లి భారం కాకూడదనే ఈ పథకం తీసుకొచ్చాం. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే డబ్బు జమ చేస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, ఎంపీడీఓ ఏ రాములు, తహసీల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి ఆర్ ఐ శోభ సీనియర్ అసిస్టెంట్ గాలయ్య రామన్నపేట సెక్రటరీ సైదిరెడ్డి వివిధ గ్రామాల జిపిఓలు. లక్ష్మీదేవి అనిత జగదీశ్వరి కే. నరసింహ పి .బిక్షపతి సిహెచ్. శ్రీనివాస్ జి. యాదయ్య ఆర్ .నరసింహకళ్యాణ లక్ష్మి సెక్షన్ అసిస్టెంట్ వంశీకృష్ణ వివిధ గ్రామాల సర్పంచులు, నీర్నంల. కందిమల్ల గోపాల్ రెడ్డి జనంపల్లి .బండ సరోజ అంజిరెడ్డి ఇస్కిల్ల పైల్ల. చందన వెంకట్ రెడ్డి సార్ సర్నేని గూడెం. గంగాదేవి స్వామి కొత్తగూడెం బద్దం యాదమ్మ యాదగిరి నిజాంపల్లి. నారపాక మాధవిబాచుప్పల. బాచుపల్లి మాధవి భూపాల్ దుబ్బాక. గట్టు నరసింహ సిరిపురం. అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి రామన్నపేట ఉపసర్పంచ్ మోటే. రమేష్మాజీ జెడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్ పీసీసీ సభ్యులు మేడి రవిచంద్ర వనం చంద్రశేఖర్ మాజీ సర్పంచులు గుత్త. నర్సిరెడ్డిగంగుల వెంకట రాజిరెడ్డి గంగుల వెంకటరెడ్డి గోదాసు .శిరీష పృథ్వీరాజ్ చిల్లర కైలాసం మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పెద్దగోని వెంకటేశం లింగస్వామి పట్టణ అధ్యక్షులు మమ్మద్ జమీరుద్దీన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, రామిని రమేష్ శంబాల వెంకన్న చల్ల సత్య ప్రకాష్ జల్ల వెంకటేశం ఎండి అక్రమ్ వార్డ్ మెంబర్స్ బండ లింగస్వామి అంజత్లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పాడి రైతు కంట కన్నీరు - రాజ్యానికి చేటు"

**నమ్ముకున్న పాడిని నమ్ముకుని, రెక్కలు ముక్కలు చేసుకుని పాలు పోసిన రైతులకు మదర్ డైరీ యాజమాన్యం చేసిన అన్యాయం.**

**తొలి అక్షరం :వలిగొండ, మే 14:** ఏలే చెంద్ర శేఖర్ బిజెపి నాయకులు, తక్షణమే బిల్లు రిలీజ్ చేయాలని అన్నారు. క్షమించరానిది. కొన్ని సొసైటీలకు దాదాపు 14 బిల్లులు బకాయి పడటం అంటే, రైతు కుటుంబాన్ని పస్తులు పెట్టడమే. ఈరోజు పాలాభిషేకాలు ఆర్భాటాల చేయడం కాదు. వడ్డీతో సహా చెల్లించాలి నెలల తరబడి నిలిపివేసిన పాల బిల్లులను కేవలం అసలు మాత్రమే కాదు, ఇన్ని రోజులు రైతులు పడ్డ ఇబ్బందులకు గానూ వడ్డీతో కలిపి వెంటనే చెల్లించాలి. లాభాల్లో నడవాల్సిన మదర్ డైరీ ఎందుకు నష్టాల్లోకి వెళ్లింది? రైతుల సొమ్ము ఎటు మళ్లింది? దీనిపై ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి. రైతులకు రావాల్సిన బిల్లులు ఇవ్వకుండా, పాలాభిషేకాలు చేస్తూ పండగలు చేసుకోవడం రైతులను అవమానించడమే. ఈ నాటకాలను పాడి రైతులు గమనిస్తున్నారు. పాడి రైతును



ముంచిన ఏ వ్యవస్థా బాగుపడదు. మా కష్టార్జితాన్ని (వడ్డీతో) సహా మాకు చెల్లించకపోతే, మదర్ డైరీకి పాలు పోయడం నిలిపివేస్తాం. ఇది కేవలం హెచ్చరిక కాదు, ఉపాధిని కోల్పోతున్న వేలాది మంది రైతుల ఆత్మగౌరవ పోరాటం. తక్షణమే బకాయిలు విడుదలతో పాటు రైతుకు వడ్డీతో సహా చెల్లించాలి లేదంటే రైతు ఆగ్రహానికి గురికాక తప్పదు. మా సొమ్మును మాకు ప్రతి పైసా వడ్డీతో చెల్లించాలి.

# డిజిటల్ మాయాజాలం..చిక్కితే అల్లాడాల్సిందే




- అమాయకులే లక్ష్యంగా సైబర్ వేట
- ఉప్పల్ ఎస్హెచ్ఓ సిఐ రామలింగారెడ్డి హెచ్చరిక
- డిజిటల్ మాయాజాలంపై పోలీసుల'సైబర్'నిఘా
- సౌత్ స్వరూప్ నగర్‌లో ఘనంగా సైబర్ అవగాహన సదస్సు




సైబర్ క్రైమ్ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఉప్పల్ ఎస్హెచ్ఓ సిఐ రామలింగారెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు), మే14:** సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తుందో అదే వేగంతో సైబర్ నేరగాళ్లు సృష్టించే డిజిటల్ మాయ కూడా విస్తరిస్తోందని ఉప్పల్ ఎస్హెచ్ఓ సిఐ వై. రామలింగారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం సౌత్ స్వరూప్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామలింగారెడ్డి మాట్లాడుతూ.... నేరగాళ్లు సామాన్యుల మనస్తత్వాలను ఆసరాగా చేసుకుని పన్నుతున్న పన్నాగాళ్లను వివరించారు.

**అమాయకత్వమే వారికి పెట్టుబడి:**

సైబర్ నేరగాళ్లు కేవలం టెక్నాలజీని మాత్రమే కాకుండా, ప్రజల ఆశను,భయాన్ని ఆయుధాలుగా వాడుకుంటున్నారని రామలింగారెడ్డి పేర్కొన్నారు. మీకు భారీ లాటరీ తగిలిందని ఆశ చూపడం,లేదా మీపై క్రిమినల్ కేసు నమోదైందని డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టడం ఇవన్నీ ప్రజలను మానసికంగా దెబ్బతీసి డబ్బులు గుంజడానికి వారు సృష్టించే మాయాజాలం అని ఆయన వివరించారు.

**మాయలో పడకుండా ఉండాలంటే?:**

ఈ డిజిటల్ మాయను ఛేదించడానికి రామలింగారెడ్డి కొన్ని కీలక సూచనలు చేశారు:

**నకిలీ గుర్తింపు కార్డులు:**

వీడియో కాల్స్‌లో పోలీస్ యూనిఫామ్ ధరించి లేదా నకిలీ ఐడి కార్డులు చూపించి భయపెట్టే వారిని నమ్మవద్దు.

**అత్యవసర ఒత్తిడి:**

వెంటనే డబ్బు చెల్లించకపోతే మీ ఖాతా సీజ్ అవుతుంది అని ఒత్తిడి చేసే వారు 99 శాతం మోసగాళ్లే అని గుర్తించాలి.

**ప్రభుత్వ సంస్థల పేరుతో:**

ఎలక్ట్రిసిటీ బోర్డు, బ్యాంకులు లేదా కొరియర్ సర్వీసుల పేరుతో వచ్చే అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దు. అనంతరం ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ.... సైబర్ భద్రతపై అవగాహన ఉండటం అంటే మన సంపాదనను మనం కాపాడుకోవడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ వాసులకు సైబర్ నేరాల బాధితులుగా మారితే అనుసరించాల్సిన 1930 హెల్ప్ లైన్ నంబర్, ఆన్‌లైన్ పోర్టల్ గురించి ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ సదస్సు ద్వారా సైబర్ నేరగాళ్ల కొత్త తరహా మోసాలపై కాలనీ వాసులకు పూర్తి అవగాహన కల్పించారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాల్లో సండ్ర

**తొలి అక్షరం/సత్తుపల్లి, మే 14:** పట్టణంలోని అయ్యగారిపేట భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు నిర్వహించిన నారాయణ సేవ (అన్నదానం) కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన సండ్ర వెంకట వీరయ్య కు ఆలయ పురోహితులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి శేషావస్త్రం కప్పి సత్కరించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సండ్ర వెంకట వీరయ్య భక్తులతో కలిసి



నారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ప్రాంత ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయ స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ వికాసానికి అక్షరమే పునాది

- బడిబాటతోనే బంగారు భవిష్యత్తు
- సిరిపురం సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి




**తొలి అక్షరం/రామన్నపేట మే 14:** మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో విద్యా చైతన్యం వెల్లివిరిసింది. గురువారం నిర్వహించిన 'బడిబాట' కార్యక్రమం లో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఒక గ్రామం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ఆ గ్రామంలోని ప్రజలందరూ విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్యను, ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. "మన ఊరు – మన బడి" వంటి కార్యక్రమాల ద్వారా పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కేవలం విద్య మాత్రమే కాకుండా, గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా గ్రామస్థులు చైతన్యవంతంగా ఉండాలని సూచించారు. గ్రామ అభివృద్ధి అనేది కేవలం ప్రజాప్రతినిధుల వల్లే సాధ్యం కాదని, ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే సిరిపురం ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ, బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉప సర్పంచ్ మూడుదూడ్ల అనూష రమేష్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వర్, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు నవీన్ కుమార్, కంకాల మల్లేశం, వార్డు సభ్యులు జెల్ల సూర్యకళ, పున్న వెంకటేష్, మోటే స్వామి, పటుడాల లక్ష్మి, గాదె యాదగిరి, పంచాయతీ సిబ్బంది తుంగ యాదగిరి, హరీష్, ఆశ వర్కర్లు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోగారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

**- గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్**

**తొలి అక్షరం/ రామన్నపేట మే 14:** బోగారం మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యార్థి, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆదేశానుసారం స్థానిక బోగారం గ్రామంలో పాఠశాల విద్యార్థుల అడ్మిషన్లు, పాఠశాల అభివృద్ధి కొరకు అదేవిధంగా విద్యార్థుల కోసం ఈ సంవత్సరం సమ్మర్ క్యాంపు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో బోగారం ఉపసర్పంచ్ బైకానీ ఉమామహేష్ యాదవ్ , పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పబ్బు జ్యోతి, వార్డు సభ్యులు కనుక మల్లేష్, నేరటి మానస సురేష్ యాదవ్, కడారి పావని పాపయ్య, గోగు సురేష్ యాదవ్, వనం అండాలు యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముస్కా వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీలత, శేఖర్ మరియు కూనూరు మహేష్ గౌడ్, కూనూరు రాజు, కూనూరు వెంకటేష్, బద్ధుల నరసింహ, మేడి కృష్ణ, కూనూరు నవీన్, గోగు లక్ష్మమ్మ, కూనూరు కబీర్దాస్, మేడి దేవి, మేడి జ్యోతి, మేడి మమత, పాఠశాల అటెండర్ భువనగిరి మంగమ్మ రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రపాలనగరం జడ్పిహెచ్ఎస్ టెన్త్ టాపర్లకు సన్మానం



**తొలి అక్షరం/రామన్నపేట మే 14:** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు, 500కు పైగా మార్కులు సాధించి, టెన్త్ టాపర్ లుగా నిలిచిన గర్ధాస్ మానస, రాస వైష్ణవి, బొల్ల శ్రీనిధి, నాహేరా అంజూమ్, కనకబోయిన శివానిలకు సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ప్రధానోపాధ్యాయులు కే. శేఖర్ సన్మానం చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. మంచి ఫలితాలు కోసం కృషి చేసిన ఉపాధ్యాయుల కు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎన్. నిర్మల మేరీ, ఎమ్ ఆల్వాల్ రెడ్డి, కే. శ్రీనివాస్ రెడ్డి, ఎస్వి ఎస్. అన్నపూర్ణ, బి. అశోక్, కే. లింగ స్వామి, జి. ప్రసన్న లక్ష్మి, పి. గీత, పి. సైదులు, పీడీ పి. మణి, కరాటే సీనియర్ ఇన్స్ట్రక్టర్ అప్పం చెన్నకేశ్వర్, కరాటే కోచ్ తెల్ల ప్రసాద్, ఎం. వేణు, కే. పెంటయ్య, పి. అరుణ, ఏఏపిసి చైర్మన్ కె. మమత, యువ నాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్, గర్ధాస్ కరుణాకర్ మాజీ ఏఎంసి డైరెక్టర్, పగుడాల వెంకటేష్, బొల్ల నర్సింహ, గర్ధాస్ బలరాం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టేకుల సోమారం గ్రామంలో రైతుల ధర్నా

**- గ్రామ సర్పంచ్ పనుమటి మమత నరేందర్ రెడ్డి**




**తొలి అక్షరం :వలిగొండ, మే 14:** ధర్నా కార్యక్రమాన్నీ ఉద్దేశించి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని రైతులు పండించిన పంట కొనుగోలు చేయడంలో ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ..వర్షాలు పడితే రైతుల పరిస్థితి ఏంటని అన్నారు.. నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చెసారు..లేని పక్షంలో రైతులతో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేస్తామణి ప్రభుత్వాన్నీ హెచారించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, రైతులు పనుమటి వెంకట్ రామ్ రెడ్డి, రాజమల్లు, శ్యామల సుదర్శన్ రెడ్డి, పనుమటి అనంత రెడ్డి , మంధడి వెంకట్ రెడ్డి, పనుమటి నర్సి రెడ్డి ,ధండెం వెంకట్ రెడ్డి ,విజయ భాస్కర్ రెడ్డి , చెగూరి నరేష్ ,శ్యామల యాధిరెడ్డి, పల్లె శ్రీశైలం, దండబోయిన బుచయ్య, ఏర్ర మల్లేష్, మంధడి రంజిత్, సారెడ్డి సతీష్ రెడ్డి, పనుమటి మహేందర్ రెడ్డి ,పాక బాలకృష్ణ, చెగురి యెల్లస్వామి, మహిళా రైతులు, యువకులు పాల్గొన్నారు..



# ఘనంగా గంగోత్రి - ఈశ్వరయ్యల వివాహం

**● వధూవరులను ఆశీర్వదించిన చిత్తారి అనంతయ్య ● నందికొట్కూరులో వైభవంగా వివాహ వేడుక ● తరలివచ్చిన రెండు రాష్ట్రాల ప్రముఖులు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే14:** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణం బుధవారం ఒక అపురూప వేడుకకు వేదికైంది.ఆంధ్రప్రదేశ్ బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఎలవర్తి సరస్వతి,ఎలవర్తి మధు దంపతుల కుమార్తె గంగోత్రి వివాహం జూపూడి బంగ్లా నివాసితులు పరిజీ గంగమ్మ -పుల్లయ్యల కుమారుడు ఈశ్వరయ్యతో అత్యంత వైభవంగా జరిగింది.ఈ వివాహ వేడుకకు వధువు తండ్రి ఎలవర్తి మధు ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆల్ ఇండియా బిబిజె అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు చిత్తారి అనంతయ్య (అడ్వకేట్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతరం ఆయన మాట్లాడుతూ..సామాజిక సేవా రంగంలో చురుగ్గా ఉండే ఎలవర్తి కుటుంబం,పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో తెలంగాణ రాష్ట్రం నుండి పలువురు ప్రముఖులు పాల్గొని సందడి చేశారు.కడమంచి సహదేవుడు (అధ్యక్షులు, తెలంగాణ బిబిజె హక్కుల పోరాట సమితి),డాక్టర్ విభూతి వెంకటేశ్వర్లు (జనరల్ సెక్రెటరీ,టిఎస్బిబిజె ఎస్సీ ఫెడరేషన్),నర్కుటి గోపాల్ (జనరల్ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ అసోసియేషన్),చిత్తారి గురుపాదం (వైస్ ప్రెసిడెంట్, బిడిఎల్ ఎంప్లాయిస్ అసోసియేషన్) ఈ వివాహం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన బేడ బుడగ జంగాల సామాజిక వర్గ ప్రతినిధుల కలయికకు చక్కని వేదికగా నిలిచింది.వివిధ జిల్లాల నుండి వచ్చిన ముఖ్య నాయకులను ఈ సందర్భంగా పరిచయం చేయడం జరిగింది.స్థానిక ఎమ్మెల్యేలు, రాజకీయ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు హాజరై విందు వినోదాల మధ్య వేడుకను విజయవంతం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు వద్దు

**- కలెక్టర్ స్నేహా శబరీష్,ఎస్పీ డా.శబరీష్ ఆదేశం**

**- నెల్లికుదురు మండలంలో కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ**







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే14:** జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, ఐఏఎస్ ఆదేశించారు.కొనుగోలు ప్రక్రియలో పోలీసు శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా ఎస్పీ డా.శబరీష్, ఐపీఎస్ స్పష్టం చేశారు.గురువారం నెల్లికుదురు మండల పరిధిలోని ఆలేరు,లాస్య తండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్లను కలెక్టర్, ఎస్పీ కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**వేగవంతమైన కొనుగోళ్లు:**

కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని, లారీల కొరత లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**కనీస వసతులు:**

ఎండ తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

**పారదర్శకత:**

ధాన్యం తూకం, తేమ శాతం పరీక్షల్లో పారదర్శకత పాటించి, రైతులకు మద్దతు ధర సకాలంలో అందేలా చూడాలన్నారు.

**అక్రమాలపై నిఘా:ఎస్పీ డా. శబరీష్**

ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ధాన్యం రవాణాలో మధ్యవర్తుల జోక్యం లేకుండా, అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ధాన్యం నిల్వలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు,కేసముద్రం సీఐ సత్యనారాయణ,నెల్లికుదురు ఎస్ఐ రమేష్, వివిధ శాఖల అధికారులు,కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.


# మందుబాబులకు పోలీసుల షాక్

**- ఓయూ పరిధిలో భారీగా డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**- ఎస్సై దుర్గరెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ**

**- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే14:** నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా పోలీసులు డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేశారు.ఇందులో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై దుర్గరెడ్డి తన సిబ్బందితో కలిసి గురువారం రాత్రి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.ప్రధాన కూడళ్ల వద్ద వాహనాలను ఆపుతూ బ్రీత్ అనలైజర్ల ద్వారా వాహనదారులకు పరీక్షలు నిర్వహించారు.

**ముమ్మర తనిఖీలు:**

రాత్రి వేళల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలతో రంగంలోకి దిగారు.ఆటోలు,కార్లు, ద్విచక్ర వాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

**కేసుల నమోదు:**

పరిమితికి మించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిపై కేసులు నమోదు చేసి, వారి వాహనాలను సీజ్ చేశారు. వీరందరికీ కౌన్సెలింగ్ నిర్వహించి కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

**ఎస్సై దుర్గరెడ్డి హెచ్చరిక:**

ఈ సందర్భంగా ఎస్సై దుర్గరెడ్డి మాట్లాడుతూ.. మద్యం మత్తులో వాహనాలు నడిపి తమ ప్రాణాల మీదకే కాకుండా, ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డ్రింక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో తనిఖీలు మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

# నెంబర్ ప్లేట్ నిబంధనలపై పోలీసుల ఉక్కుపాదం

**● ఒక్క రోజే రూ. 3.37 లక్షల జరిమానా**








Special Drive cases on 14.05.2026

| S.No | Police station | Number plate violation | | | Writings on the vehicle | |
|---|---|---|---|---|---|---|
| | | Cases | Amount | Charge sheet | Cases | Amount |
| 1 | Malkajgiri Tr PS | 72 | 21200 | 2 | 3 | 2100 |
| 2 | Gopalpuram Tr PS | 206 | 44800 | 18 | 0 | 0 |
| 3 | Jawaharnagar Tr PS | 88 | 20400 | 4 | 0 | 0 |
| 4 | Trimulgherry Tr PS | 175 | 34400 | 3 | 5 | 3500 |
| 5 | Alwal Tr PS | 128 | 23800 | 8 | 14 | 9800 |
| 6 | Begumpet Tr PS | 179 | 34000 | 9 | 2 | 1400 |
| Zone- I | | 848 | 178600 | 44 | 24 | 16800 |
| 1 | LB Nagar Tr PS | 132 | 26000 | 10 | 0 | 0 |
| 2 | Vanasthalipuram Tr PS | 101 | 22000 | 18 | 0 | 0 |
| 3 | Uppal Tr PS | 182 | 40200 | 7 | 1 | 700 |
| 4 | Kushaiguda Tr PS | 100 | 30800 | 0 | 1 | 700 |
| 5 | Ghatkesar Tr PS | 105 | 21200 | 8 | 0 | 0 |
| Zone- II | | 620 | 140200 | 43 | 2 | 1400 |
| Total | | 1468 | 318800 | 87 | 26 | 18200 |

Sections:
Number Plate Violation -80(A)APMVR,50,51 CMVR r/w 177 MVA
Writings on the vehicle-Sec-50 of M.V. Rules /177, 179 MVA

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే14:** నగర రోడ్లపై వాహనదారుల క్రమశిక్షణను పెంచడమే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక కార్యాచరణను ముమ్మరం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నెంబర్ ప్లేట్లు, వాహనాలపై అడ్డగోలు రాతలే లక్ష్యంగా గురువారం (మే 14) నగరవ్యాప్తంగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో భారీగా కేసులు నమోదయ్యాయి. కేవలం 24 గంటల వ్యవధిలోనే వేల సంఖ్యలో వాహనదారులపై చర్యలు తీసుకోవడం నగరంలో చర్చనీయాంశంగా మారింది. **రికార్డు స్థాయిలో ఉల్లంఘనలు:** అధికారిక గణాంకాల ప్రకారం ఈ తనిఖీల్లో ప్రధానంగా నెంబర్ ప్లేట్ ఉల్లంఘనలే ఎక్కువగా వెలుగుచూశాయి. **మొత్తం కేసులు:** నెంబర్ ప్లేట్ నిబంధనలు అతిక్రమించినందుకు 1,468 మందిపై కేసులు నమోదు చేశారు. **వసూలైన జరిమానా:** ఈ ఉల్లంఘనల ద్వారా మొత్తం రూ. 3,18,800 జరిమానా విధించారు. **ఛార్జ్ షీట్లు:** నిబంధనలను పదేపదే అతిక్రమిస్తున్న 87 మందిపై పోలీసులు కోర్టులో ఛార్జ్ షీట్లు దాఖలు చేశారు. **అనధికారిక రాతలపై గురి:** నెంబర్ ప్లేట్లతో పాటు వాహనాల బాడీపై అనవసరమైన రాతలు, స్టిక్కర్లు అంటించిన వాహనదారులను కూడా పోలీసులు వదిలిపెట్టలేదు. ఈ విభాగంలో మొత్తం 26 కేసులు నమోదు కాగా, రూ. 18,200 జరిమానా వసూలైంది. ముఖ్యంగా అల్వాల్ పరిధిలో అత్యధికంగా 14 కేసులు ఈ విభాగంలోనే నమోదవ్వడం గమనార్హం. **జోన్ల వారీగా తనిఖీల హోరు:** నగరంలోని రెండు ప్రధాన జోన్ల పరిధిలో తనిఖీలు అత్యంత ఉధృతంగా సాగాయి. **జోన్-1:** మొత్తం 848 నెంబర్ ప్లేట్ కేసులు నమోదు చేసి, రూ. 1,78,600 జరిమానా వసూలు చేశారు. ఇక్కడ గోపాలపురం (206 కేసులు), తిరుమలగిరి (175 కేసులు) అగ్రస్థానంలో ఉన్నాయి. **జోన్-2:** ఈ జోన్ పరిధిలో 620 కేసులు నమోదు కాగా, ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే అత్యధికంగా 182 కేసులు నమోదయ్యాయి. **చట్టం ఏం చెబుతోంది?** వాహనదారులు మోటార్ వాహనాల చట్టం (ఎంవిఎ) లోని సెక్షన్ 177, 179, సిఎంవిఆర్ సెక్షన్ 50, 51 ప్రకారం నిర్ణీత నమూనాలోనే నెంబర్ ప్లేట్లను కలిగి ఉండాలి.ఫ్యాన్సీ అక్షరాలు వాడినా, నెంబర్లు స్పష్టంగా లేకపోయినా లేదావాహనాలపై ఇతర రాతలుఉన్నా కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

## పీఎంజే జ్యువెలరీ చోరీ కేసులో కరీంనగర్ పోలీసులకు కీలక విజయం... ముగ్గురు నిందితుల అరెస్ట్



**తొలి అక్షరం/కరీంనగర్ మే14:** కరీంనగర్‌లో సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలరీ చోరీ కేసులో పోలీసులకు కీలక విజయం లభించింది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పర్యవేక్షణలో జరిగిన ప్రత్యేక ఆపరేషన్‌లో బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో మొత్తం ఐదుగురు ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించగా, ఇంకా ఇద్దరు పరారీలో ఉన్నారు.పోలీసుల దర్యాప్తులో ఈ భారీ చోరీకి బీహార్‌కు చెందిన కుఖ్యాత నేరస్థుడు సుబోధ్ సింగ్ ప్రధాన సూత్రధారి అని తేలింది. ప్రస్తుతం అతను మరో కేసులో జైలులో ఉన్నప్పటికీ, ఈ కేసులో అతని పాత్రపై పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు. అరెస్టయిన నిందితులను విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ చోరీలో ప్రత్యక్షంగా, పరోక్షంగా మొత్తం 11 మంది ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారందరి వివరాలను సేకరించిన పోలీసులు, ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.దాదాపు రెండు నెలల ముందుగానే ఈ చోరీకి ప్రణాళిక రచించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. బీహార్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన రెండు వేర్వేరు బృందాలు సంయుక్తంగా ఈ నేరాన్ని అమలు చేసినట్లు పోలీసులు తెలిపారు.నిందితుల వద్ద నుంచి 6 పిస్టల్స్, 15 మ్యాగజైన్లు, రూ.51 వేల నగదు, 2 మొబైల్ ఫోన్లు, 2 సిమ్ కార్డులు, 2 వాహనాలు, భారీ మొత్తంలో బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.చోరీ అనంతరం కొందరు నిందితులు నకిలీ నాణేలు వినియోగిస్తూ తప్పించుకుని పశ్చిమ బెంగాల్ చేరుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. మిగిలిన నిందితుల కోసం వివిధ రాష్ట్రాల్లో గాలింపు కొనసాగుతోందని, త్వరలో వారినీ అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు. కరీంనగర్ పోలీసుల ఈ విజయవంతమైన ఆపరేషన్‌ను ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కేసుతో అంతర్రాష్ట్ర నేర ముఠా కార్యకలాపాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు పేర్కొన్నారు.



# కోహ్లీ అరుదైన రికార్డు



ఐపీఎల్ 2026 సీజన్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఒక అద్భుతమైన మైలురాయిని చేరుకున్నాడు. బుధవారం రాయ్‌పూర్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తుది జట్టులో చోటు దక్కించుకోవడంతో కోహ్లీ ఈ అరుదైన ఘనత సాధించాడు. ఇది విరాట్ కోహ్లీకి ఐపీఎల్ కెరీర్‌లో 279వ మ్యాచ్. దీనితో లీగ్ చరిత్రలోనే అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా కోహ్లీ రికార్డు పుస్తకాల్లోకి ఎక్కాడు. గతంలో ఈ రికార్డు మహేంద్ర సింగ్ ధోనీ, రోహిత్ శర్మ పేరు మీద ఉండేది. వీరిద్దరూ తలో 278 మ్యాచ్‌లతో కోహ్లీతో సమానంగా ఉండగా, తాజా మ్యాచ్‌తో విరాట్ అందరికంటే ముందు వరుసలో నిలిచాడు. ఐపీఎల్ అంటేనే రికార్డుల వేదిక, అలాంటిది ఈ మెగా టోర్నీలో మోస్ట్ క్యాప్డ్ ప్లేయర్‌గా నిలవడం సామాన్యం కాదు. ఎంఎస్ ధోనీ ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ స్క్వాడ్‌లో ఉన్నప్పటికీ ఈ సీజన్‌లో ఇంకా మైదానంలోకి దిగలేదు. మరోవైపు రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. వీరిద్దరినీ వెనక్కి నెట్టి విరాట్ కోహ్లీ ఈ సరికొత్త శిఖరాన్ని చేరుకున్నాడు. రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ కోహ్లీ కెరీర్‌లో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది. కేవలం ఒకే ఫ్రాంచైజీ తరపున ఇన్ని మ్యాచ్‌లు ఆడటం కోహ్లీ అంకితభావానికి నిదర్శనం అని క్రికెట్ విశ్లేషకులు కొనియాడుతున్నారు. ఈ కీలక మ్యాచ్‌లో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. పిచ్ పరిస్థితిని బట్టి చూస్తే రెండో ఇన్నింగ్స్‌లో బౌన్స్ మారే అవకాశం ఉందని, అందుకే ప్రత్యర్థిని తక్కువ పరుగులకే కట్టడి చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు పాటిదార్ తెలిపాడు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆర్సీబీ 11 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో రెండో స్థానంలో ఉంది. గత మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై ఉత్కంఠభరిత విజయం సాధించిన బెంగళూరు టీమ్, అదే జోరును కొనసాగించి ప్లేఆఫ్స్ బెర్తును ఖరారు చేసుకోవాలని పట్టుదలతో ఉంది. జట్టులోని ఆటగాళ్లందరూ మంచి ఫామ్‌లో ఉండటం ఆర్సీబీకి ప్లస్ పాయింట్ అవుతోంది. మరోవైపు కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్య రహానే కూడా తమకు బౌలింగ్ చేయడమే ఇష్టమని చెప్పాడు. కేకేఆర్ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో ఉన్నప్పటికీ, గత నాలుగు మ్యాచ్‌ల్లో వరుస విజయాలతో దూసుకుపోతోంది. సీజన్ ఆరంభంలో తడబడిన త్రీ-టైమ్ ఛాంపియన్స్, ఇప్పుడు సరైన టైమింగ్‌లో పుంజుకున్నారు. ప్రతి మ్యాచ్‌ను ఒక్కో అడుగుగా భావిస్తూ సింపుల్‌గా ప్లాన్ చేస్తున్నామని రహానే తెలిపాడు. ప్లేఆఫ్స్ రేసులో ఉండాలంటే కేకేఆర్‌కు ఈ మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించిన ఈ మ్యాచ్‌లో గెలిచి తమ విజయ పరంపరను ఐదుకు పెంచాలని కోల్‌కతా చూస్తోంది.



## శార్దూల్ బంతికి బిత్తరపోయిన
# శ్రేయస్ అయ్యర్

ధర్మశాల స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ ధాటిగా ఇన్నింగ్స్ ప్రారంభించింది. 11 ఓవర్లు ముగిసేసరికి పంజాబ్ ఒక వికెట్ నష్టానికి 107 పరుగులు చేసి పటిష్ట స్థితిలో ఉంది. ఈ దశలో ముంబై తాత్కాలిక కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా, 12వ ఓవర్ వేసే బాధ్యతను శార్దూల్ ఠాకూర్‌కు అప్పగించాడు. ఆ ఓవర్ రెండో బంతికే సెంచరీ దిశగా సాగుతున్న ప్రభ్‌సిమ్రాన్ సింగ్‌ను అవుట్ చేసిన శార్దూల్, ముంబైకి బ్రేక్ ఇచ్చాడు. ప్రభ్‌సిమ్రాన్ అవుట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ఎదుర్కొన్న మొదటి బంతికే ఫోర్ కొట్టి శుభారంభం చేశాడు. అయితే ఆ మరుసటి బంతికే శార్దూల్ ఒక అద్భుతాన్ని సృష్టించాడు. గుడ్ లెంగ్త్‌లో పడిన బంతి అనూహ్యంగా స్వింగ్ అవుతూ ఆఫ్ స్టంప్‌ను గిరాటేసింది. ఆ బంతిని అంచనా వేయడంలో అయ్యర్ పూర్తిగా విఫలమయ్యాడు. బంతి వెళ్లిన వేగానికి, ఆ స్వింగ్‌కు అయ్యర్ నోరెళ్లబెట్టాడు. కనీసం బంతి ఎటు నుంచి వచ్చిందో కూడా అర్థం కాక అయోమయంలో ఉండిపోయాడు.అయ్యర్ వికెట్ తీసిన వెంటనే శార్దూల్ ఆనందానికి అవధులు లేవు. మైదానంలో పరుగెత్తుతూ తనదైన శైలిలో సంబరాలు చేసుకున్నాడు. ఒకే ఓవర్లో ఇద్దరు కీలక బ్యాటర్లను అవుట్ చేసి పంజాబ్‌ను కష్టాల్లోకి నెట్టాడు. ఈ వీడియో ఇప్పుడు క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. నెటిజన్లు దీనిని "సీజన్ ఉత్తమ బంతి"గా అభివర్ణిస్తున్నారు. కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో శార్దూల్ చేసిన ఈ ప్రయోగం ముంబై జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపింది.మంచి ఆరంభం లభించినా, శార్దూల్ వేసిన ఆ ఒక్క ఓవర్ పంజాబ్ స్కోరు వేగాన్ని తగ్గించింది. కెప్టెన్ అయ్యర్ తక్కువ పరుగులకే వెనుదిరగడం జట్టుపై ఒత్తిడి పెంచింది. బుమ్రా వ్యూహం పారడంతో ముంబై ఇండియన్స్ మ్యాచ్‌పై పట్టు సాధించింది. ఈ అద్భుతమైన డెలివరీ ఐపీఎల్ చరిత్రలో ఒక ప్రత్యేకమైన వికెట్‌గా నిలిచిపోతుందనడంలో సందేహం లేదు.


# 2026 ట్రై సిరీస్‌కు భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ

**• టీమ్‌ఇండియాలోకి వైభవ్ సూర్యవంశీ ఎంపిక • కేప్టెన్‌గా తిలక్ వర్మ, వైస్ కెప్టెన్‌గా రియాన్ పరాగ్**

రాజస్థాన్ రాయల్స్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీకి టీమ్‌ఇండియా పిలుపు అందింది. సెలక్టర్లు అతడిని భారత జాతీయ జట్టులోకి తీసుకున్నారు. ప్రస్తుతం క్రికెట్ లవర్స్ ఐపీఎల్ ఎంజాయ్ చేస్తున్న వేళ బీసీసీఐ మరో కీలక సిరీస్‌కు భారత్- ఏ జట్టును ప్రకటించింది. వచ్చే నెల శ్రీలంక, అఫ్గానిస్థాన్ జట్లతో జరగనున్న ట్రై సిరీస్‌కు 15 మందితో కూడిన జట్టును వెల్లడించింది. ఈ జట్టుకు తిలక్ వర్మ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. రియాన్ పరాగ్ వైస్‌కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.



ఈ సిరీస్‌కు వైభవ్‌ను కూడా ఎంపిక చేశారు.వైభవ్‌తోపాటు పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు ప్రియాంశ్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్, ఆయుశ్ బదోనీ, విప్రజ్ నిగమ్, హర్ష్ దూబే, యశ్ ఠాకూర్, హర్ష్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, అర్షద్ ఖాన్ తొలిసారి టీమ్‌ఇండియా పిలుపు అందుకున్నారు. ఈ జట్టులో దాదాపు ప్రస్తుత ఐపీఎల్‌లో అదరగొడుతున్న ఆటగాళ్లకే సెలక్టర్లు ప్రాధాన్యం ఇచ్చారు. అలాగే ఈ సిరీస్‌తో వైభవ్‌ను ఎప్పుడెప్పుడు టీమ్‌ఇండియా జట్టులో చూద్దామా అనుకున్న ప్రేక్షకుల ఎదురుచూపులకు తెరపడినట్లు అయ్యింది! మరి మన కుర్రాళ్లు ఎంతవరకు ఆకట్టుకుంటారో చూడాలి.కాగా, భారత్- శ్రీలంక- అఫ్గానిస్థాన్ జట్లు తలపడనున్న ఈ సిరీస్‌ను వన్డే ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. శ్రీలంక వేదికగా జూన్ 09న సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ లో ఆతిథ్య శ్రీలంకతో భారత్ తలపడనుంది. ఒక్కో జట్టు ఈ సిరీస్‌లో నాలుగేసి మ్యాచ్‌లు ఆడుతుంది. టాప్ 2లో నిలిచిన రెండు జట్లు టైటిల్ ఫైట్‌లో పాల్గొంటాయి. జూన్ 21న ఫైనల్ మ్యాచ్ ఉండనుంది.




# పవర్‌ప్లేలో నయా రికార్డు సృష్టించిన రబాడ

ఐపీఎల్ 2026 సీజన్‌లో సౌతాఫ్రికా స్పీడ్‌స్టర్ కగిసో రబడ తన ప్రతాపాన్ని కొనసాగిస్తున్నాడు. అహ్మదాబాద్ వేదికగా మంగళవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో రబడ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. ఈ మ్యాచ్‌లో తన కోటా 4 ఓవర్లలో కేవలం 28 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా కొత్త బంతితో రబడ వేసిన స్పెల్ ఈ సీజన్‌లోనే అత్యంత ప్రమాదకరమైనదిగా నిలిచింది. పవర్‌ప్లేలోనే అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, స్మరణ్ రవిచంద్రన్ వంటి కీలక బ్యాటర్లను పెవిలియన్ పంపి హైదరాబాద్ టీమ్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఈ అదిరిపోయే ప్రదర్శనతో రబడ ఐపీఎల్ చరిత్రలో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఈ సీజన్ పవర్‌ప్లే ఓవర్లలో రబడ ఇప్పటివరకు మొత్తం 16 వికెట్లు సాధించాడు. తద్వారా ఒకే ఐపీఎల్ సీజన్ పవర్‌ప్లేలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మిచెల్ జాన్సన్ (2013), ట్రెంట్ బౌల్ట్ (2020) రికార్డులను సమం చేశాడు. ప్రస్తుతం రబడ కంటే ముందు కేవలం మహమ్మద్ షమీ మాత్రమే ఉన్నాడు. షమీ 2023 సీజన్‌లో పవర్‌ప్లేలో 17 వికెట్లు పడగొట్టి టాప్‌లో ఉన్నాడు. రబడ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే ఈ రికార్డును బ్రేక్ చేయడం పెద్ద కష్టమేమీ కాదనిపిస్తోంది.ప్రస్తుత 2026 సీజన్ పవర్‌ప్లే వికెట్ల చార్ట్‌లో కూడా రబడ అందరికంటే చాలా ముందున్నాడు. రబడ 16 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా, భువనేశ్వర్ కుమార్ 12 వికెట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. జోఫ్రా ఆర్చర్, మహమ్మద్ సిరాజ్ చెరో 9 వికెట్లతో తర్వాత స్థానాల్లో ఉన్నారు. రబడ ఎకానమీ కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ, వికెట్లు తీయడంలో మాత్రం తనదైన మార్క్ చూపిస్తున్నాడు. వికెట్లు తీయడం వల్ల ప్రత్యర్థి టీమ్ రన్ రేట్‌ను కంట్రోల్ చేయడంలో రబడ సక్సెస్ అవుతున్నాడు.ఈ మ్యాచ్‌లో రబడ దెబ్బకు సన్‌రైజర్స్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోవడానికి చాలా ఇబ్బంది పడ్డారు. పవర్‌ప్లే ముగిసేసరికి హైదరాబాద్ స్కోరు కేవలం 34/4 మాత్రమే. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్‌కు ఇది రెండో అత్యల్ప పవర్‌ప్లే స్కోరు కావడం గమనార్హం. అలాగే పవర్‌ప్లేలోనే 4 వికెట్లు కోల్పోవడం హైదరాబాద్ టీమ్‌కు ఈ సీజన్‌లో ఇదే మొదటిసారి. అంతకుముందు గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్ హాఫ్ సెంచరీలతో రాణించి తమ జట్టుకు 168 పరుగుల గౌరవప్రదమైన స్కోరు అందించారు. ఆ తర్వాత టార్గెట్ ఛేజింగ్‌లో సన్‌రైజర్స్ సెటిల్ అవ్వకుండా రబడ ఆరంభం నుండే ఒత్తిడి పెంచాడు.ముందుగా అభిషేక్ శర్మను ఎక్స్‌ట్రా పేస్ ఇంకా బౌన్స్‌తో అవుట్ చేసిన రబడ, ఆ వెంటనే ఇషాన్ కిషన్‌ను తన ట్రాప్‌లో పడేసాడు. తన స్పెల్ మధ్యలో స్మరణ్ రవిచంద్రన్‌ను కూడా అవుట్ చేసి హైదరాబాద్ అగ్రెసివ్ బ్యాటింగ్ లైనప్‌ను కకావికలం చేసాడు. ఈ సీజన్ అంతటా రబడ తన రా పేస్, అక్యురేట్ లెంగ్త్స్ తో బ్యాటర్లను భయపెడుతున్నాడు. పిచ్ ఎలాంటిదైనా సరే తన బౌలింగ్‌తో వికెట్లు రాబట్టడం రబడకు వెన్నతో పెట్టిన విద్య. గుజరాత్ టైటాన్స్ దగ్గర ఐపీఎల్‌లోనే అత్యంత పవర్‌ఫుల్ పేస్ అటాక్ ఎందుకు ఉందో రబడ మరోసారి నిరూపించాడు.

## విమర్శకుల నోర్లు మూయించిన
# ప్రభ్‌సిమ్రాన్ సింగ్



ఈ ఐపీఎల్ సీజన్ మధ్యలో ప్రభ్‌సిమ్రాన్ సింగ్ సుమారు 10 కిలోల బరువు పెరిగాడని, దాని వల్ల ఆయన క్రీజులో చురుగ్గా కదలలేకపోతున్నారని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. గత మూడు ఇన్నింగ్స్‌ల్లో విఫలం కావడంతో ఈ విమర్శలు మరింత ఎక్కువయ్యాయి. అయితే ముంబై ఇండియన్స్‌తో జరిగిన పోరులో ఆయన తన అసాధారణ క్లాస్ ప్రదర్శించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. బరువు పెరిగారన్న వారికి తన పరుగుల వేగంతోనే గట్టి జవాబు ఇచ్చాడు.ధర్మశాల స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ప్రభ్‌సిమ్రాన్ సింగ్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 32 బంతుల్లోనే 57 పరుగులు సాధించి ముంబై బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టాడు. ఈ ఇన్నింగ్స్‌లో మొత్తం 10 బౌండరీలు (6 ఫోర్లు, 4 సిక్సర్లు) బాదాడు. 178.12 స్ట్రైక్ రేటుతో సాగిన ఈ మెరుపు ఇన్నింగ్స్ ప్రస్తుత సీజన్‌లో ఆయనకు ఐదవ అర్ధ సెంచరీ కావడం విశేషం. స్టాండ్స్‌లో కూర్చున్న పంజాబ్ కింగ్స్ యజమాని ప్రీతి జింటా, ప్రభ్‌సిమ్రాన్ షాట్లకు ముగ్ధురాలై నిలబడి చప్పట్లతో అభినందించాడు.ప్రభ్‌సిమ్రాన్ ఈ భారీ ఇన్నింగ్స్ ఆడటంలో అదృష్టం కూడా కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌లో ఆయనకు రెండుసార్లు లైఫ్ లభించింది. వ్యక్తిగత స్కోరు 5 పరుగుల వద్ద ఉన్నప్పుడు నమన్ ధీర్ క్యాచ్ జారవిడచగా, 28 పరుగుల వద్ద కార్బిన్ బాష్ మరో క్యాచ్ వదిలేశాడు. ఈ అవకాశాలను చక్కగా వినియోగించుకున్న ప్రభ్‌సిమ్రాన్, పంజాబ్ జట్టుకు బలమైన పునాది వేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ఈ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 12 మ్యాచ్‌లలో 43.90 సగటుతో 439 పరుగులు సాధించాడు. ముఖ్యంగా 170.15 స్ట్రైక్ రేటుతో పరుగులు రాబడుతూ జట్టుకు మెరుపు ఆరంభాలను అందిస్తున్నాడు.కీలక సమయంలో ప్రభ్‌సిమ్రాన్ ఫామ్‌లోకి రావడం పంజాబ్ జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపింది. విమర్శలను పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోతే విజయం వరిస్తుందని ఆయన నిరూపించాడు.



# సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేఆఫ్స్ చేరాలంటే ..

ఐపీఎల్ 2026లో భాగంగా అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చిత్తు చిత్తుగా ఓడిపోయిన సంగతి తెలిసిందే. 82 పరుగుల తేడాతో ఘోర ఓటమిని చవిచూసింది. ఫలితంగా ఎస్ఆర్‌హెచ్ నెట్‌రన్‌రేటు (ం0.331) దారుణంగా పడిపోయింది. ఈ ఓటమితో పాయింట్ల పట్టికలో ప్రస్తుతానికి సన్‌రైజర్స్ హైదరాబాద్ స్థానం మారకున్నా కూడా ప్లేఆఫ్స్ అవకాశాలు మాత్రం కొద్దిగా కష్టంగా మారాయి. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలవాల్సిన పరిస్థితి ఉంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు సన్‌రైజర్స్ హైదరాబాద్ 12 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 7 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. మరో 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ప్రస్తుతం 14 పాయింట్లతో పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. లీగ్ దశలో ఎస్ఆర్‌హెచ్ మరో రెండు మ్యాచ్‌లు మే 18న చెన్నైతో, మే22న ఆర్‌సీబీతో ఆడనుంది. అయితే ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా ప్లేఆఫ్స్ బెర్తును ఖరారు చేసుకోవాలంటే.. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు మిగిలిన రెండు మ్యాచ్‌లు.. చెన్నై, ఆర్‌సీబీపై విజయం సాధించాల్సి ఉంటుంది. అప్పుడు సన్‌రైజర్స్ ఖాతాలో 18 పాయింట్లు ఉంటాయి. మెరుగైన రన్‌రేటు కలిగి ఉంటే ఇతర జట్ల సమీకరణాలు కలిసి వస్తే టాప్-2లో కూడా చోటు దక్కించుకోవచ్చు. ఇక మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో ఎస్ఆర్‌హెచ్ ఒక్క మ్యాచ్‌లో ఓడిపోయినప్పటికి కూడా ప్లేఆఫ్స్‌కు చేరుకునే అవకాశాలు ఉన్నాయి.




# కేడీ ట్రైలర్ విడుదల

ధ్రువ్ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కేడీ: ది డెవిల్' మే 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజయ్ దత్ కీలకపాత్రలో నటించారు. తాజాగా దీని తెలుగు ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'ఇది అంతం కాదు.. ఆరంభం' అని ధ్రువ్ తన డైలాగులతో ఆకట్టుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ పాట పలు వివాదాలకు కారణమైన విషయం తెలిసిందే. దాన్ని అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ తొలగించారు. దీంతో తెలుగులో ఆ పాటను ఉంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

## కురుప్ప విడుదలకు ముందే ఇబ్బందులు

### చివరి నిముషంలో షోలు రద్దు

తమిళ స్టార్ హీరో సూర్య నటించిన తాజా చిత్రం కరుప్పు విడుదలకు ముందే అనూహ్య ఇబ్బందుల్లో చిక్కుకుంది. దర్శకుడు ఆర్జే బాలాజి తెరకెక్కించిన ఈ సినిమాను తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం మే 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో షోలు రద్దు కావడంతో




అభిమానులు నిరాశ చెందుతున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం నుంచే థియేటర్లలో షోలు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ విడుదలకు ముందు ఆర్థికపరమైన చిక్కులు తలెత్తడంతో మార్నింగ్ షోలు నిలిచిపోయినట్లు సమాచారం. తమిళనాడులో ప్రత్యేక షోలకు అనుమతులు వచ్చినప్పటికీ, అవి కూడా రద్దు కావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న విజయ్ ప్రభుత్వం ఉదయం 9 గంటల స్పెషల్ షోలకు పర్మిషన్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత కూడా ఒక్క షో పడకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. బుక్‌మైషోలో ఉదయం ఆటలకు సంబంధించిన బుకింగ్స్ కనిపించకపోవడంతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో కూడా పలు థియేటర్లలో మార్నింగ్ షోలు క్యాన్సిల్ అయ్యాయి. మ్యాట్నీ షోల బుకింగ్స్ కూడా రద్దు చేసినట్లు సమాచారం. ఓవర్సీస్‌లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అమెరికాలో ప్రీమియర్ షోలు నిలిపివేయడంతో పాటు, వీకెండ్ బుకింగ్స్‌పై కూడా అనిశ్చితి నెలకొంది. దీంతో సినిమా రిలీజ్‌పై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ పరిణామాలపై నిర్మాత ఎస్ఆర్ ప్రభు సోషల్ మీడియాలో స్పందించారు. 'అనివార్య కారణాల వల్ల ఉదయం 9 గంటల ప్రదర్శనలు రద్దు చేయబడ్డాయి. అందరికీ మా హృదయపూర్వక క్షమాపణలు' అంటూ ట్వీట్ చేశారు.




## మైసా కోసం ర ష్మిక ప్రత్యేక ట్రైనింగ్

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో

అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. 'ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం' అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.

------




## దర్శకుడిగా మారుతున్న హీరో రామ్...

23వ చిత్రంతో దర్శకుడిగా అదృష్టాన్ని పరీక్షించుకోనున్న వైనం ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని దర్శకుడిగా మారనున్నారు. 'దేవదాసు' చిత్రంతో హీరోగా రామ్ ప్రయాణం మొదలైంది. తనదైన నటన, చలాకీతనంతో, అదిరిపోయే డ్యాన్సులతో అభిమానులను సంపాదించుకున్నారు. రెండు దశాబ్దాల పాటు కెమెరా ముందు మ్యాజిక్ చేసిన రామ్ ఇప్పుడు మెగా ఫోన్ పట్టుకోనున్నారు. రామ్ హీరోగా నటిస్తున్న తదుపరి చిత్రంలో అభిమానులకు అదిరిపోయే వార్త సిద్ధమైంది.హీరోగా తన 23వ చిత్రానికి రామ్ స్వయంగా దర్శకత్వం వహించనున్నాడు. ఈ చిత్రంతో ఆయన దర్శకుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన రేపు శుక్రవారం ఉదయం 10:08 గంటలకు అట్టహాసంగా వెలువడనుంది. తాను దర్శకుడిగా మారనున్నట్లు రామ్ రేపు అధికారికంగా ప్రకటించనున్నారు. ఇది తన డ్రీమ్ ప్రాజెక్టు కావడంతో, ఆయనే దర్శకత్వం చేయాలనుకుంటున్నారు. ఈ చిత్రానికి సంబంధించి ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రానికి సామ్ సీఎస్ సంగీత దర్శకుడిగా వ్యవహరించనున్నారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక పూర్తయ్యాక, తర్వాత రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. అభిమానులు రేపు రామ్ అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.


## పెద్ది క్రేజ్ పెంచేలా ప్రమోషన్స్

### ముంబైలో ఒకటి..భోపాల్‌లో మరో ఈవెంట్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు సినిమాపై అంచనాలను అమాంతం పెంచగా.. ఇప్పుడు మేకర్స్ ప్రమోషన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తున్నారు. 'పెద్ది' కోసం భారీ స్థాయిలో జాతీయ ప్రమోషనల్ క్యాంపెయిన్‌ను ఎ÷-లాన్ చేసినట్లు మేకర్స్ ప్రకటించారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' థియేట్రికల్ ట్రైలర్‌ను మే 18న ముంబైలో నిర్వహించే గ్రాండ్ ఈవెంట్‌లో విడుదల చేయనున్నారు. ఈ ట్రైలర్ లాంచ్‌ను కేవలం సినిమా ఈవెంట్‌గా కాకుండా, పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రచార కార్యక్రమంగా మలచాలని చిత్రబృందం భావిస్తోంది. జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను ప్రత్యేకంగా ఎ÷-లాన్ చేస్తున్నట్లు




సమాచారం. ఇక ట్రైలర్ లాంచ్‌తో ప్రమోషన్స్ ఆగిపోవడం లేదు. సినిమా కథలోని భారతీయ మూలాలను సెలబ్రేట్ చేసేలా మేకర్స్ మే 23న భోపాల్‌లో ప్రత్యేక సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. 'హార్ట్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన భోపాల్‌లో ఈ వేడుకను అత్యంత వైభవంగా ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ప్రధాన ఆకర్షణగా ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ నిలవనున్నారు. 'పెద్ది' చిత్రానికి సంగీతం అందిస్తున్న రెహమాన్ స్వయంగా వేదికపై లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నారు. 'సౌండ్ ఆఫ్ పెద్ది' పేరుతో ప్రత్యేక మ్యూజికల్ ప్రెజెంటేషన్‌ను కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. రెహమాన్‌తో పాటు పలువురు ప్రముఖ గాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి', 'రైరై రారా' పాటలు సోషల్ మీడియాలో భారీ స్పందన తెచ్చుకున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ మాస్ లుక్, ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు పాన్ ఇండియా స్థాయిలో రెస్పాన్స్ రావడంతో సినిమాపై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రానికి బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తుండగా, వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



## విరోష్ జోడీ..యాడ్‌కు విశేష స్పందన

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడీ మరోసారి సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించింది. అభిమానులు ప్రేమగా 'విరోష్' అని పిలుచుకునే ఈ జంట తాజాగా కలిసి చేసిన ఎయిర్‌బీఎన్‌బీ కపుల్ యాడ్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో రికార్డు స్థాయిలో స్పందన అందుకుంటోంది. ఈ యాడ్ పోస్టుకు ఇప్పటికే 9.1 మిలియన్లకు పైగా లైక్స్ రావడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక లైక్స్ సాధించిన యాడ్ పోస్టుల్లో ఇది రెండో స్థానంలో నిలిచినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఆసక్తికర విషయం ఏమిటంటే.. మొదటి స్థానంలో కూడా విజయ్-రష్మిక జంటే ఉండటం అభిమానులను మరింత ఆనందం కలిగిస్తుంది. గతంలో ఈ జంట కలిసి చేసిన మాన్యవార్ వెడ్డింగ్ క్యాంపెయిన్ యాడ్ సోషల్ మీడియాలో భారీ రికార్డులు సృష్టించింది. ఆ యాడ్ పోస్టుకు 11.5 మిలియన్లకు పైగా లైక్స్ రావడంతో పాటు 100 మిలియన్లకు పైగా వ్యూస్ దక్కాయి. అప్పట్లో అది సోషల్ మీడియాలో పెద్ద సంచలనంగా మారింది. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజాలు లియోనల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో కలిసి చేసిన లూయిస్ విట్టన్ యాడ్ పోస్టులతో పోలిస్తే.. విజయ్-రష్మిక యాడ్స్‌కు ఎక్కువ రెస్పాన్స్ రావడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ స్థాయి స్పందన రావడానికి ప్రధాన కారణం వీరిద్దరికీ ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ దేవరకొండ ప్రస్తుతం దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న 'రౌడీ జనార్దన్' చిత్రంలో నటిస్తున్నారు. అలాగే దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ రూపొందిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'లో రష్మిక మందన్నతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక రష్మిక మందన్న కూడా వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. బాలీవుడ్‌లో షాహిద్ కపూర్‌తో కలిసి 'కాక్‌టెయిల్ 2'లో నటిస్తుండగా, తెలుగులో 'మైసా' చిత్రంలో కనిపించనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో వరుస అవకాశాలు అందుకుంటూ ఆమె కెరీర్ దూసుకెళ్తోంది.